




# గౌతమ్ న్యూస్

తెలుగు దిన పత్రిక








హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 169, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, గురువారం - 25- జూలై - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## బడ్జెట్ ఏ రోజు నుండి అమలులోకి వస్తుంది?



ఢిల్లీ బడ్జెట్ 2024: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంటులో సాధారణ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇది మోడీ ప్రభుత్వం 3.0 మొదటి బడ్జెట్. అదే సమయంలో నిర్మలా సీతారామన్‌కి ఇది ఏడో బడ్జెట్. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరానికి సమర్పించబడిన పూర్తి బడ్జెట్. ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుండి మార్చి 31 వరకు అని మనకు తెలుసు. వార్షిక బడ్జెట్ ఈ కాలానికి మాత్రమే. సాధారణంగా కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి నెల మొదటి పని రోజున సమర్పించబడుతుంది మరియు ఏప్రిల్ 1 నుండి అమలులోకి వస్తుంది. ఈ రోజు జూలై 23న సమర్పించబడిన ఈ వార్షిక బడ్జెట్ ఎప్పుడు అమలు చేయబడుతుందని మీరు ఇప్పుడు ఆశ్చర్యపోతారు. మనం అర్థం చేసుకుందాం. మిగతా..2లో

# చీకటి ఒప్పందాలతో తెలంగాణకు అన్యాయం



- కేసీఆర్ సభకు ఎందుకు రాలేదని ప్రశ్నించిన రేవంత్ రెడ్డి
- మోదీ చూస్తే ఏమైనా అవుతుందేమోనని భయపడ్డారేమోనని ఎద్దేవా
- పేమెంట్ కోటాలో పదవిని కొట్టేశారని మేమూ అనగలమన్న కేటీఆర్
- బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్న చర్చను సమర్థిస్తున్నామని స్పష్టీకరణ
- బడ్జెట్‌లో 8o8=0 అయిందన్న కేటీఆర్

హైదరాబాద్ : కేంద్రబడ్జెట్‌లో తెలంగాణ కు అన్యాయం జరిగిందంటూ అసెంబ్లీలో ఈరోజు చర్చ జరిగింది. ఈ చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కేటీఆర్ మధ్య మాటల యుద్ధం సాగింది. కీలకమైన చర్చ జరుగుతుంటే కేసీఆర్ సభకు ఎందుకు రాలేదని సీఎం ప్రశ్నించారు. కేంద్రాన్ని నిలదీయాల్సిన సమయంలో సభకు రాలేదని విమర్శించారు. మోదీ చూస్తే

# అధికారులపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫైర్



అమరావతి, : చంద్రబాబు నా యకుడు కేబి నెట్‌లోని పలువురు మంత్రుల పట్ల కొందరు ఉన్నతా ధికారులు వ్యవహరిస్తున్న తీరుపై అసెంబ్లీ లాబీలో చర్చ జరిగింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి డోలా శ్రీ బాల మిగతా..2లో

# 230 సీట్లు రాకుంటే మాట్లాడే హక్కు లేదా నిర్మలా జీ ?



ఢిల్లీ : అదేటో రాజకీయాలు ప్రజాస్వామ్యాలు అన్నీ సంఖ్యా స్వామ్యాలు అయిపోయాయి. అధికారంలో ఉన్న వారికి ఎవరైనా ప్రశ్నించ బోతే వీళ్ళకు ఎన్ని సీట్లు ఉన్నాయి, ఎన్ని ఓట్లు వచ్చాయని వెంటనే




గద్దిస్తారు. అసలు ఈ దేశంలో ఓటు హక్కు ఉన్న ప్రతీ పౌరుడూ ప్రశ్నించవచ్చు అన్న మౌలిక సూత్రాన్ని ఎందుకు గుర్తించరో అర్థం కాదు. దేశంలో వందల కోట్ల మంది పౌరులు ఉన్నారు. అంతమందీ చట్ట సభలకు వెళ్లలేరు. అలాంటిది వారి ప్రతినిధిగా గెలిచిన వారు కూడా బలమైన పార్టీలుగా ఉండాలని ఆయా పార్టీలకు వచ్చిన నంబర్ గొప్పగా ఉండాలని కొత్త లెక్కలేవే ముందుకు తెస్తున్నారా అన్న డౌట్లు అయితే కలగక మానదు. అసెంబ్లీకి ముందే ఆదేశాలు ఇవ్వాల్సింది పవన్ ఇదిలా ఉంటే కేంద్ర ఆర్థిక మంత్రి హోదాలో

## జగన్ గారూ... ఇండియా కూటమిలోని పార్టీలన్నీ మీ వెంట నిలుస్తాయి



ఢిల్లీలో జగన్ నేతృత్వంలో వైసీపీ నిరసన కార్యక్రమం

హాజరైన శివసేన రాజ్యసభ సభ్యురాలు ప్రియాంక చతుర్వేది

ఏపీలో హింసను ఖండిస్తున్నామని వెల్లడి

గవర్నర్ జోక్యం చేసుకోవాలని డిమాండ్

సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకుని విచారణ జరపాలని విజ్ఞప్తి

## ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం



- తల్లికి వందనం పథకానికి విధివిధానాలు రూపొందిస్తున్నట్లు వెల్లడి
- ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో చదివే వారందరికీ వర్తిస్తుందని స్పష్టీకరణ
- ఈ పథకంలో లోటుపాట్లు లేకుండా చూస్తున్నామని వెల్లడి

అమరావతి: ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం వర్తిస్తుందని ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఈ పథకంపై శాసన మండలిలో

## మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించే విషయంలో కేంద్రంపై ఒత్తిడి తెస్తాం



రాహుల్ గాంధీతో సమావేశమైన 12 మంది సభ్యుల రైతు ప్రతినిధుల బృందం

కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించేలా ప్రైవేటు బిల్లు పెట్టాలని కోరిన రైతులు

ఆగస్ట్ 15న దేశవ్యాప్తంగా ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పిన రైతు నేతలు

ఢిల్లీ : కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించే విషయంలో ఇండియా కూటమి తరఫున కేంద్రం

# ఎంతో బాధతో మద్యంపై శ్వేతపత్రం విడుదల చేస్తున్నా

- కొనసాగుతున్న ఏపీ అసెంబ్లీ సమావేశాలు
- బుధవారం ఎక్సైజ్ పాలసీపై శ్వేతపత్రం విడుదల చేసిన చంద్రబాబు
- మద్యం పేరుతో ఇష్టారాజ్యంగా దోచుకున్నారని విమర్శలు



అమరావతి : ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు మద్యంపై అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ భయంకరమైనది... అమల్లోకి వస్తే ఆస్తులు దోచేవారు



ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లుపై చర్చను ప్రారంభించిన మంత్రి అనగాని

అనాలోచితంగా ఈ చట్టాన్ని తీసుకువచ్చారన్న చంద్రబాబు

ల్యాండ్ టైటిలింగ్ అనేది లోపభూయిష్టమని ఆగ్రహం

# ఏపీలో శాంతిభద్రతలు క్షీణించాయి.. రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది...

- జంతర్‌మంతర్ వద్ద వైసీపీ ధర్నా
- లోకేశ్ రెడ్‌బుక్ హోర్డింగులు రాష్ట్రమంతా ప్రదర్శించారన్న జగన్
- 45 రోజుల్లో 30కిపైగా హత్యలు జరిగాయని ఆరోపణ
- 300 మంది వలస వెళ్లిపోయారని ఆవేదన
- 560 మంది ప్రైవేటు వ్యక్తుల ఆస్తులు ధ్వంసమయ్యాయన్న జగన్



వివరాలు 2లో..

అమరావతి: ఏపీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపించారు. ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో దీక్ష చేపట్టిన జగన్ మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో శాంతిభద్రతలు పూర్తిగా మిగతా..2లో

## టేకాఫ్ అవుతుండగా కూలిన విమానం..!



ఢిల్లీ : నేపాల్ రాజధాని కాఠ్మాండూలో ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకుంది. కాఠ్మాండూ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అవుతున్న సమయంలో ఆ విమానం కూలిపోయింది. ఆ విమానంలో మొత్తం 19 మంది ఉన్నారు. ఇప్పటివరకు నలుగురి మృతదేహాలను వెలికి తీశారు. కాఠ్మాండూలోని త్రిభువన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుంచి బుధవారం ఉదయం శౌర్య ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం బయల్దేరింది. విమానం టేకాఫ్ అవుతున్న సమయంలో క్రాష్ అయింది. మిగతా..2లో

# మోదీ ప్రభుత్వం పెట్టిన ప్రతి బిల్లుకు మద్దతు పలికారు

మోదీ తెచ్చిన ప్రతి బిల్లుకూ మద్దతు పలికారన్న రేవంత్ రెడ్డి

దళిత రాష్ట్రపతి, తెలుగు ఉపరాష్ట్రపతికి మద్దతిచ్చామని కేటీఆర్ కౌంటర్

రేవంత్ రెడ్డి పరాన్నజీవి అని చురక



వివరాలు 2లో..

హైదరాబాద్ : కేంద్ర బడ్జెట్‌పై తెలంగాణ అసెంబ్లీలో చర్చ సందర్భంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు

# మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించే విషయంలో కేంద్రంపై ఒత్తిడి తెస్తాం

మొదటి పేజి తరువాయి

ఇండియా కూటమి తరఫున కేంద్రంపై ఒత్తిడి తీసుకు వస్తామని కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయన పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో రైతు సంఘాల నేతలతో సమావేశమయ్యారు. 12 మంది సభ్యుల రైతు ప్రతినిధుల బృందం కలిసింది. తమ చిరకాల డిమాండ్ అయిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించేలా ప్రైవేటు మెంబర్ బిల్లు ప్రవేశపెట్టాలని రాహుల్ గాంధీని కోరారు. మద్దతు ధర కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తామని వారికి కాంగ్రెస్ అగ్రనేత హామీ ఇచ్చారు.

ఆగస్ట్ 15న దేశవ్యాప్తంగా ట్రాక్టర్ ర్యాలీ: రైతు సంఘాల నేతలు

తమ డిమాండ్ల సాధన కోసం ఆగస్ట్ 15న దేశవ్యాప్తంగా ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించనున్నట్టు రైతు నేతలు ప్రకటించారు. కొత్త క్రిమినల్ చట్టాల ప్రతులను కూడా దగ్ధం చేయనున్నట్టు తెలిపారు. ఆగస్ట్ 31న 'ఢిల్లీ ఛలో' మార్చ్ 200 రోజులు పూర్తి చేసుకుంటుందన్నారు. ఆ రోజున పంజాబ్, హర్యానా సరిహద్దులోని ఖనౌరి, శంభు, తదితర ప్రాంతాలకు ప్రజలు చేరుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మర్చా నేతలు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1న ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ జిల్లాలో మెగా ర్యాలీ నిర్వహించనున్నట్టు తెలిపారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ భయంకరమైనది... అమల్లోకి వస్తే ఆస్తులు దోచేవారు

అమరావతి: ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం అమల్లోకి వచ్చి ఉంటే ప్రజల ఆస్తులను దోచుకొని ఉండేవారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. తాము ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు చట్టాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంటున్నామన్నారు. బుధవారం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లుపై శాసన సభలో చర్చ సాగింది. ఈ చర్చను మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రారంభించారు. హక్కులు లేకుండా చేయడమే ఈ బిల్లు ఉద్దేశంగా కనిపిస్తోందని సత్యప్రసాద్ అన్నారు. మరిన్ని భూవివాదాలకు దారితీసేలా ఈ చట్టం ఉందన్నారు. పేద రైతులకు ఇబ్బంది వస్తే నేరుగా హైకోర్టుకు వెళ్లాలంటే ఎలా? అని ప్రశ్నించారు. చిన్నచిన్న వివాదాలు వస్తే పెద్ద లాయర్‌ను పెట్టుకొని ఖర్చులు ఎలా భరిస్తారు? అన్నారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ... ల్యాండ్ టైటిలింగ్ అనేది భయంకరమైన చట్టం అన్నారు. ఏమాత్రం ఆలోచించకుండా ఈ చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు. ఈ చట్టం తీసుకురావడంతో చాలా సమస్యలు వచ్చాయన్నారు. ప్రజలను చైతన్యవంతులను చేస్తూ లాయర్లు ఎక్కడికక్కడ ఆందోళన చేశారని గుర్తు చేశారు. భూమి అనేది తరతరాలుగా వారసత్వంగా వచ్చే సొమ్ము అన్నారు. వాటికి ప్రభుత్వ ముద్రవేసి పట్టాదార్ పాస్ పుస్తకం ఇవ్వడం ఆనవాయితీ అన్నారు. కానీ ముఖ్యమంత్రి ఫొటో వేసుకొని ఎక్కడైనా పట్టా పాస్ పుస్తకాలు ఇస్తారా? అని ప్రశ్నించారు. ఇటీవల భూసర్వే అన్నారని... తద్వారా ఎక్కడికి అక్కడ భూవివాదాలు పెంచారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ అనేది లోపభూయిష్టమన్నారు.

# టేకాఫ్ అవుతుండగా కూలిన విమానం..!

మొదటి పేజి తరువాయి

ఆ విమానంలో మొత్తం 19 మంది ఉన్నారు. ఇప్పటివరకు నలుగురి మృతదేహాలను వెలికి తీశారు. కాఠ్మాండూలోని త్రిభువన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుంచి బుధవారం ఉదయం శౌర్య ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం బయల్దేరింది. విమానం టేకాఫ్ అవుతున్న సమయంలో క్రాష్ అయింది. దాంతో మంటలు చెలరేగి పెద్ద ఎత్తున పొగలు వ్యాపించాయి. ఆ విమానంలో సిబ్బందితో సహా మొత్తం 19 మంది ఉన్నారు. ఈ ప్రమాదంలో విమానం మొత్తం దగ్ధమైంది. దీంతో ఆ విమానంలో ఉన్న 19 మందిలో 18 మంది మరణించారు. విమాన పైలెట్ తీవ్ర గాయాలపాలయ్యాడు. సమాచారం అందుకున్న వెంటనే సహాయక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎమ్ఆర్ సఖ్యగా గుర్తించి సిబ్బంది, అతడిని విమానం నుంచి బయటకు తీసి కాఠ్మాండూ మెడికల్ కాలేజ్ హాస్పిటల్‌కు తరలించారు. పైలెట్‌కు కంటిపై గాయాలు అయినట్టు తెలుస్తోంది. చికిత్స అనంతరం అతడు కోలుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. ప్రత్యక్ష సాక్షులు చెప్పిన సమాచారం ప్రకారం. ఆ విమానం రన్ వైపై వెళుతుండగా జారిపోయి దాని రెక్క కిందకు తగిలింది. దీంతో మంటలు చెలరేగాయి. విమానం గాల్లోకి్ద్గా%ంఎ%ఎగిరిన తర్వాత ఆ మంటలు మరింత పెద్దవై విమానం క్రాష్ అయిపోయింది. ఆ విమానం స్థానిక శౌర్య ఎయిర్‌లైన్స్‌కు చెందినది. కాగా, ఇటీవలి కాలంలో నేపాల్‌లో విమాన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. బడ్జెట్ కొరత కారణంగా సరైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకపోవడం, అక్కడి అననుకూల పరిస్థితులు ఈ ప్రమాదాలకు కారణాలు. అక్కడ రన్ వేలు మంచుతో నిండిన కొండల మధ్యలో ఉంటాయి. అలాంటి పరిస్థితుల్లో విమానాలను నడపడం బాగా అనుభవం ఉన్న పైలెట్లకు కూడా కత్తి మీద సామే అని నిపుణులు పేర్కొంటున్నారు.

# ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం

మొదటి పేజి తరువాయి

అందరికీ తల్లికి వందనం వర్తిస్తుందని ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఈ పథకంపై శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. తల్లికి వందనం పథకానికి విధివిధానాలను రూపొందిస్తున్నట్లు చెప్పారు. పైగా ఈ పథకం ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో చదివే విద్యార్థులందరికీ వర్తిస్తుందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ ఇస్తామని ఎన్నికల ప్రచారంలోనే చెప్పామని, ఆ మాటకు కూడా కట్టుబడి ఉన్నామన్నారు. నిబంధనలు రూపొందించేందుకు కాస్త సమయం కావాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా రూపొందించడమే తమ లక్ష్యమన్నారు. ఈ అంశంపై మంత్రులతో చర్చిస్తున్నట్లు చెప్పారు. గతంలో ఒక్కొక్కరికి రూ.15 వేలు ఇస్తామని చెప్పి... ఆ తర్వాత రూ.14 వేలు, అనంతరం రూ.13 వేలకు తగ్గిందన్నారు. అర్హత నిబంధనలు కూడా గత ప్రభుత్వం మార్చిందన్నారు. ఇలాంటి లోటుపాట్లు లేకుండా చూస్తున్నామన్నారు. తల్లికి వందనం కింద ప్రతి ఒక్కరికి రూ.15 వేలు ఇస్తామన్నారు.

# జగన్ గారూ... ఇండియా కూటమిలోని పార్టీలన్నీ మీ వెంట నిలుస్తాయి

ఢిల్లీ: ఢిల్లీలో వైసీపీ చేపట్టిన ధర్నాకు శివసేన (ఉద్ధవ్ థాకరే గ్రూప్) ఎంపీ ప్రియాంక చతుర్వేది కూడా మద్దతు పలికారు. జగన్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వైసీపీ ఏర్పాటు చేసిన వీడియో, ఫొటో ఎగ్జిబిషన్ ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ప్రియాంక చతుర్వేది మాట్లాడుతూ, ఏపీలో ఎన్నికల తర్వాత ఏం జరుగుతోందో అందరికీ తెలిసేలా చేసిన జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానని వెల్లడించారు. ఈ తరహా చైతన్యవంతమైన వాతావరణం (నిరసన ప్రదర్శన) సృష్టించినందుకు విజయసాయిరెడ్డికి కూడా ధన్యవాదాలు తెలుపుతున్నట్టు వివరించారు. "వాస్తవానికి రాష్ట్రాల్లో ఏం జరుగుతోందో ఢిల్లీకి తెలిసే పరిస్థితి లేదు. ఇతర రాష్ట్రాలతో ఢిల్లీ ఎప్పుడో సంబంధాలు కోల్పోయింది. ప్రజాస్వామ్యం ముప్పును ఎదుర్కొంటోంది. రాజ్యాంగానికి కూడా విలువ ఇవ్వని పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రభుత్వాలు వస్తుంటాయి... పోతుంటాయి. కానీ రాజకీయ హింస ఎక్కడ జరిగినా ఖండించాల్సిందే. జగన్ గారూ... ఈ సందర్భంగా మీకు హామీ ఇస్తున్నాం... ఇండియా కూటమిలోని అన్ని పార్టీలు మీకు మద్దతుగా నిలుస్తాయి. ఇది ఏపీలో మాత్రమే జరుగుతున్న హింస కాదు, మీ పార్టీ కార్యకర్తలు మాత్రమే ఇలాంటి దారుణాలు ఎదుర్కొనడంలేదు.. దేశమంతా ఇలాగే జరుగుతోంది. ఏపీలో జరుగుతున్న హింసాత్మక పరిణామాల పట్ల గవర్నర్ జోక్యం చేసుకోవాలి. సుప్రీంకోర్టు కూడా సుమోటోగా స్వీకరించి విచారణ జరపాలి. ఏపీ ప్రజల వెంట మేముంటాం, వారి పోరాటానికి మేం మద్దతు పలుకుతాం" అని ప్రియాంక చతుర్వేది ఆవేశంగా ప్రసంగించారు.

# ఏపీలో శాంతిభద్రతలు క్షీణించాయి.. రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది...

మొదటి పేజి తరువాయి



ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో దీక్ష చేపట్టిన జగన్ మీడియాతో మా ట్లాడుతూ.. ఏపీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని పేర్కొన్నారు. 45 రోజుల్లోనే 30కిపైగా హత్యలు జరిగాయని ఆరోపించారు. దాడుల భయంతో దాదాపు 300 మంది వలస వెళ్లిపోయారని తెలిపారు. ప్రైవేటు ఆస్తులను యథేచ్ఛగా ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే 560 మంది ప్రైవేటు వ్యక్తుల ఆస్తులు ధ్వంసమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా? లేదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు కుమారుడు లోకేశ్ రెడ్‌బుక్ పట్టుకున్న ఫొటోలతో కూడిన హోర్డింగ్‌లు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఇది ఎలాంటి సందేశాన్ని పంపుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోందని విమర్శించారు. దాడులు చేస్తున్న, చంపుతున్న, ఆస్తులు ధ్వంసం చేస్తున్న వారిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఈ రోజు వారు అధికారంలో ఉన్నారని, రేపు తాము అధికారంలోకి వస్తామని జగన్ పేర్కొన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి వాటికి పాల్పడలేదన్నారు. తామెప్పుడూ ఇలాంటి వాటిని ప్రోత్సహించలేదని పేర్కొన్నారు. కానీ, ఈ రోజు రాష్ట్రంలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఎలా ఉందో చూడాలని కోరారు. తాము ప్రదర్శించిన ఫొటోలు, వీడియోలు చూడాలని జాతీయ మీడియాను, నాయకులను జగన్ కోరారు.

# ఎంతో బాధతో మద్యంపై శ్వేతపత్రం విడుదల చేస్తున్నా

మొదటి పేజి తరువాయి



ముఖ్యమంత్రి చంద్రబాబు మద్యంపై అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ, గత ఐదేళ్లుగా జరిగింది చూస్తే, పాతికేళ్లలో కూడా కోలుకోలేనంత దెబ్బ తగిలిందని అన్నారు. పాలన ఎలా ఉండకూడదో, పాలకుడు ఎలా ఉండకూడదో 2019-24 మధ్య జరిగిన పాలన ఒక కేస్ స్టడీగా మిగిలిపోతుందని చంద్రబాబు వివరించారు. "కొంతమంది అవసరాల కోసం తప్పులు చేస్తారు. కొందరు అత్యాశతో తప్పులు చేస్తారు. కొందరు డబ్బుల ఉన్మాదంతో తప్పులు చేస్తారు. ఈ ఐదేళ్లలో డబ్బుల ఉన్మాదంతో విధ్వంసం చేశారు. ఈ క్రమంలోనే ఎంతో బాధతో నేడు ఎక్సైజ్ విధానంపై శ్వేతపత్రం విడుదల చేస్తున్నాను. రాష్ట్రంలో మద్యపాన నిషేధం తెస్తామని హామీ ఇచ్చారు. క్రమేణా మద్యం దుకాణాలు తగ్గించుకుంటూ వస్తామని చెప్పారు... మద్యాన్ని ఫైవ్ స్టార్ హోటళ్లకే పరిమితం చేస్తామన్నారు. రాష్ట్రంలో 4,380 మద్యం షాపులు ఉంటే, వాటిని 2,934కి తగ్గించారు. మళ్లీ వాటిని 3,392 షాపులకు పెంచారు. ఏపీ టూరిజం పేరిట 458 దుకాణాలు కేటాయించారు. 2019లో 840 బార్లు ఉంటే, ఇప్పటికీ ఆ బార్లు అలాగే ఉన్నాయి. పేరుకే మద్యపాన నిషేధం... కమిట్ మెంట్ లేదు... మనసులో మాత్రం వేరే ఉద్దేశాలు పెట్టుకున్నారు. మద్యం ధరలు పెంచుకుంటూ పోతే... మద్యం తాగేవాళ్లు ఆటోమేటిగ్గా తగ్గుతూ వస్తారని చెప్పారు. దానివల్ల రాష్ట్రం బాగుపడిపోతుందట... నాడు ఇదే కుర్చీలో కూర్చుని ఉపన్యాసాలు ఇస్తే అందరూ విన్నారు. కానీ ధరలు 75 శాతం పెంచారు. అధికారంలోకి వస్తూనే కొత్త జీవో తెచ్చి అడ్డగోలుగా రేట్లు పెంచారు. రూ.80 ధరను రూ.160కి పెంచారు... రూ.160 ఉండే బాటిల్ ను రూ.320కి పెంచారు.... రూ.240 ఉండే మద్యం బాటిల్ ను రూ.480కి పెంచారు... రూ.480 బాటిల్ ను రూ.960కి పెంచారు... పిచ్చితనం కాకపోతే, మైండ్ ఉండే వాడు ఎవడూ ఇలా చేయడు. తెలంగాణ, తమిళనాడు, ఒడిశాతో పోల్చితే మన రాష్ట్రంలో విపరీతంగా ధరలు పెంచేశారు. ఈ అస్తవ్యస్త విధానం ఫలితంగా ఎక్సైజ్ శాఖలో విపరీతంగా కేసులు పెరిగి పోయాయి. ఆ తర్వాత 2020లో జీవో నెం.256 తీసుకువచ్చారు. ఆ తర్వాత మళ్లీ రేట్లు తగ్గించారు. వీళ్లు 2019 ఎన్నికలప్పుడు చెప్పింది ఏమిటి... క్రమంగా రాష్ట్రంలో మద్యపానం శాతాన్ని తగ్గించుకుంటూ వస్తామన్నారు. కానీ వాస్తవానికి జరిగింది వేరు. మద్యపానం శాతం 2024 నాటికి బాగా పెరిగింది. 2019-20లో ఒక వ్యక్తి సగటున 5.55 లీటర్ల మద్యం సేవిస్తే... అది 2020-21లో 3.37 శాతం, 2021-22లో 4.79 శాతం, 2022-23లో 6.03 శాతం, 2023-24లో 6.23 శాతంగా నమోదైంది. దేశంలోని ఇతర ప్రాంతాల్లో దొరికే లిక్కర్ ఏపీలో దొరకని పరిస్థితి తీసుకువచ్చారు. ప్రజలకు ఇష్టంలేని బ్రాండ్లను షాపుల్లో ఉంచారు. వాళ్లు ఏ బ్రాండ్లు పెడితే అవే తాగే పరిస్థితి ఏర్పడింది. పొరుగు రాష్ట్రాల్లో ఆదాయం పెరిగింది కానీ, ఏపీ మద్యంపై ఆదాయం తగ్గిపోయింది. మద్యం వినియోగం అమాంతం పెరిగిపోయినా, ఆదాయం మాత్రం తగ్గింది. తగ్గిన ఆదాయం వైసీపీ నేతల జేబుల్లోకి వెళ్లింది. పేదవాడు రోజంతా కష్టపడి బాధలు మర్చిపోయేందుకు తాగుతాడు. పేదవాడి మద్యం బలహీనతను ఆసరాగా చేసుకుని దోచుకున్నారు. పేదవాడికి అమ్మే లిక్కర్ పై విపరీతంగా ధరలు పెంచేశారు. ప్రధానంగా 5 టాప్ బ్రాండ్ల కంపెనీలను రాష్ట్రం నుంచి తరిమేశారు. లోకల్ బ్రాండ్ల రేట్లను పెంచేశారు. బూమ్ బూమ్, ఇతర పేర్లతో రకరకాల బ్రాండ్లు తీసుకువచ్చారు" అని చంద్రబాబు వివరించారు.

# చీకటి ఒప్పందాలతో తెలంగాణకు అన్యాయం

మొదటి పేజి తరువాయి

ఈ చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కేటీఆర్ మధ్య మాటల యుద్ధం సాగింది. కీలకమైన చర్చ జరుగుతుంటే కేసీఆర్ సభకు ఎందుకు రాలేదని సీఎం ప్రశ్నించారు. కేంద్రాన్ని నిలదీయాల్సిన సమయంలో సభకు రాలేదని విమర్శించారు. మోదీ చూస్తే ఏమైనా అవుతుందేమోనని భయ పడుతు న్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కుటుంబం సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై బీఆర్ఎస్ తమ నిర్ణయం చెప్పాలన్నారు. మొన్న ఢిల్లీకి వెళ్లి చీకట్లో మాట్లాడుకొని వచ్చిందే మీ అభిప్రాయమా? అని చురక అంటించారు. చీకటి ఒప్పందాలతో తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. తాము అయ్యలు, తాతల పేర్లు చెప్పుకొని పైకి రాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. స్వశక్తితో ఈ స్థాయికి ఎదిగామన్నారు.

రాహుల్ గాంధీని అంటున్నారా?: కేటీఆర్ చురక

తమకు ఈ చర్చకు సంబంధించి తీర్మానం కాపీ అందలేదని కేటీఆర్ అన్నారు. చర్చకు కేసీఆర్ అవసరం లేదని, తామే చాలన్నారు. సీఎంకు ఓపిక, సహనం ఉండాలని సూచించారు. అయ్యలు, తాతలు అంటూ ముఖ్యమంత్రి అంటున్నారని, అనాలనుకుంటే పేమెంట్ కోటాలో పదవి కొట్టేశారని తాము కూడా అనవచ్చునని చురక అంటించారు. అయ్యల పేర్లు, తాతల పేర్లు చెప్పుకొని వచ్చారని ముఖ్యమంత్రి అంటున్నారని... ఆయన రాహుల్ గాంధీని ఉద్దేశించి అన్నారా? అని కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా స్పీకర్ ను ఉద్దేశించి.. మీరు మాకు మాత్రమే చెబుతున్నారని... కానీ అధికార పార్టీని వారించడం లేదని అన్నారు.

### చర్చను సమర్థిస్తున్నాం

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్న చర్చను తాము పూర్తిగా సమర్థిస్తున్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో మనకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ అనే పదం కూడా రాలేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని... అందుకు అక్కడ బీఆర్ఎస్ లేకపోవడమేనని కేటీఆర్ అన్నారు.

### 8౦8=0 అంటూ వ్యంగ్యం!

సాధారణంగా 8౦8=16 అవుతుందని, కానీ ఇక్కడ మనకు జరిగింది మాత్రం గుండు సున్నా అని చురక అంటించారు. గత లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 8, బీజేపీ 8 సీట్లలో గెలిచిన నేపథ్యంలో కేటీఆర్ పైవిధంగా మాట్లాడారు.

నిన్నటి బడ్జెట్ చూశాక తెలంగాణలోని ప్రతి బిడ్డకు మనకు జరిగిన అన్యాయం తెలిసిందన్నారు. గతంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఇప్పుడు సమాధానం చెప్పాలని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ కేంద్రంతో సఖ్యతగా లేనందువల్లే మనకు నిధులు రాలేదని గతంలో ముఖ్యమంత్రి అన్నారని గుర్తు చేశారు. ఇప్పుడు దానికి సమాధానం చెప్పాలని నిలదీశారు. ఢిల్లీ తత్వం ఇన్నాళ్లకు బోధపడిందన్నారు.

తెలంగాణ హక్కులు ఎవరు కాలరాసినా మెడలు వంచుతామన్నారు. విభజన సమయంలో తెలంగాణ హక్కుల కోసం పోరాడామని... మోదీ ప్రభుత్వంపై పోరాడామని... ఇప్పుడూ పోరాడుతామన్నారు. సభా నాయకుడు ఇష్టారీతిన విమర్శలు చేయడం సరికాదన్నారు.

# మోదీ ప్రభుత్వం పెట్టిన ప్రతి బిల్లుకు మద్దతు పలికారు

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మోదీ ప్రభుత్వం పెట్టిన ప్రతి బిల్లుకు మద్దతు పలికారని సీఎం విమర్శిస్తే... అవసరమైన వాటికి కచ్చితంగా మద్దతిచ్చామని... కానీ రైతు చట్టాల వంటి వాటికి మాత్రం దూరం జరిగామని కేటీఆర్ తెలిపారు. అదానీలతో కాంగ్రెస్ ప్రభుత్వం కుమ్మక్కయిందని కేటీఆర్ ఆరోపించారు. అదానీ, అంబానీలతో కుమ్మక్కు కావాల్సిన అవసరం తమకు లేదని సీఎం అన్నారు. అసలు కేసీఆరే కేంద్రం తెచ్చిన ఎన్నో చట్టాలకు మద్దతు తెలిపారని ఆరోపించారు. నోట్ల రద్దు, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలు... ఇలా ఎన్నింటికో మద్దతు తెలిపారన్నారు. నోట్ల రద్దు గొప్ప నిర్ణయమని కేసీఆర్ అన్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నాయకులు గాలి మాటలు మాట్లాడవద్దని సూచించారు. బీఆర్ఎస్ రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. మీరు చేసిన అప్పుకు వడ్డీలు కట్టలేని పరిస్థితి ఉందని కేటీఆర్‌ను ఉద్దేశించి సీఎం అన్నారు. ప్రజలు అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఓడించినా బీఆర్ఎస్‌లో అహం తగ్గలేదన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకుంటే మంచిదని సూచించారు. తాము కేంద్రానికి భయపడుతున్నట్లుగా కేటీఆర్ చెబుతున్నారని... కానీ ఇదివరకు మోదీకి కేసీఆరే ఊడిగం చేశారన్నారు. జీఎస్టీ తెచ్చినప్పుడు బీఆర్ఎస్ కేంద్రానికి మద్దతు పలికిందన్నారు. పైగా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి జీఎస్టీ బిల్లుకు మద్దతు తెలిపారని విమర్శించారు. బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు ప్రత్యేక విమానంలో వెళ్లి ఆర్టీఐ సవరణకు ఓటు వేశారన్నారు.

యస్... కచ్చితంగా అందుకే ఓటేశాం: కేటీఆర్

కేంద్రం తీసుకువచ్చిన ప్రతి బిల్లుకు తాము మద్దతు పలికినట్లుగా సీఎం చెబుతున్నారని కానీ అందులో వాస్తవం లేదన్నారు. దళితుడైన రామ్ నాథ్ కోవింద్ రాష్ట్రపతి అవుతుంటే, తెలుగువాడైన వెంకయ్యానాయుడు ఉపరాష్ట్రపతి అవుతుంటే తాము కచ్చితంగా మద్దతు పలికామన్నారు. అవును... కేంద్రానికి ఈ విషయాల్లో కచ్చితంగా మద్దతిచ్చామన్నారు. కానీ రైతు చట్టాలకు తాము మద్దతివ్వలేదని స్పష్టం చేశారు. అయినా రేవంత్ రెడ్డి ఢిల్లీలో బీజేపీకి మద్దతిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ మీద ముఖ్యమంత్రి ఇష్టారీతిన మాట్లాడుతున్నారన్నారు. తాము గెలవలేదని రేవంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని... తమ పార్టీని బీజేపీలో విలీనం చేస్తామని అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ రేవంత్ రెడ్డిలా తాము పరాన్నజీవులం కాదని... ఉద్యమం సమయంలో పదవులకు రాజీనామా చేశామన్నారు. బీజేపీతో చీకటి ఒప్పందం ఉన్నదే రేవంత్ రెడ్డికి అన్నారు.

సింగరేణిపై చర్చకు సిద్ధం: భట్టివిక్రమార్క

సింగరేణి అంశంపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. కేటీఆర్ వివిధ అంశాలపై సభతో పాటు రాష్ట్రాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. హైదరాబాద్ పవర్ సర్కిల్‌ను ప్రైవేటు వాళ్లకు ఇస్తున్నట్లు ఎక్కడా చెప్పలేదన్నారు. ఎవరో పత్రికలో రాసిన దానిని పట్టుకొని సభలో మాట్లాడితే ఎలా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వాళ్లలా ఏది పడితే అది చేసేవాళ్లం కాదన్నారు.

# బడ్జెట్ ఏ రోజు నుండి అమలులోకి వస్తుంది?

మొదటి పేజి తరువాయి

అదే సమయంలో నిర్మలా సీతారామన్‌కి ఇది ఏడో బడ్జెట్. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరానికి సమర్పించబడిన పూర్తి బడ్జెట్. ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుండి మార్చి 31 వరకు అని మనకు తెలుసు. వార్షిక బడ్జెట్ ఈ కాలానికి మాత్రమే. సాధారణంగా కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి నెల మొదటి పని రోజున సమర్పించబడుతుంది మరియు ఏప్రిల్ 1 నుండి అమలులోకి వస్తుంది. ఈ రోజు జూలై 23న సమర్పించబడిన ఈ వార్షిక బడ్జెట్ ఎప్పుడు అమలు చేయబడుతుందని మీరు ఇప్పుడు ఆశ్చర్యపోతారు. మనం అర్థం చేసుకుందాం.

బడ్జెట్ శాసన ప్రక్రియ ద్వారా వెళుతుంది : కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక వ్యవహారాల విభాగం తయారు చేసి, ఆర్థిక మంత్రి సమర్పిస్తారు. ఇది రాబోయే ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వ అంచనా ఖర్చులు మరియు ఆదాయాన్ని చూపుతుంది. సమర్పించిన తర్వాత, బడ్జెట్ శాసన ప్రక్రియ ద్వారా వెళుతుంది, దీనిలో విభజన బిల్లు మరియు ఆర్థిక బిల్లు పార్లమెంటులో ఆమోదించబడతాయి. ఈ రెండు బిల్లులు చట్టంగా మారాలంటే పార్లమెంటు ఉభయ సభలు మరియు రాష్ట్రపతి ఆమోదం అవసరం. ఆ తర్వాత ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి అమలులోకి వస్తాయి.

ఎన్నికల సమయంలో మధ్యంతర బడ్జెట్ వస్తుంది : లోక్‌సభ ఎన్నికలు జరిగే ఏడాదిలో, ఎన్నికలకు ముందు మధ్యంతర బడ్జెట్ మరియు కొత్త ప్రభుత్వం తరువాత పూర్తి బడ్జెట్ తీసుకురావాలనే నిబంధన ఉంది. ఏప్రిల్ నుంచి మే వరకు ఎన్నికలు జరగనున్నందున ఈసారి ఫిబ్రవరిలో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మధ్యంతర బడ్జెట్ ద్వారా, కొత్త ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ఏర్పడే వరకు మిగిలిన నెలల ఖర్చు కోసం పార్లమెంటు నుండి అనుమతి తీసుకోబడుతుంది. ఎన్నికల తర్వాత కొత్త ప్రభుత్వం మిగిలిన ఆర్థిక సంవత్సరానికి పూర్తి బడ్జెట్‌ను సమర్పిస్తుంది. మధ్యంతర బడ్జెట్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు ఆదాయ, వ్యయాల అంచనాలు ఉంటాయి.

ఈ పూర్తి బడ్జెట్ ఎప్పుడు అమలులోకి వస్తుంది? : ఈ ఆర్థిక సంవత్సరంలో, ఏప్రిల్ 2024 నుండి జూలై 2024 వరకు నాలుగు నెలల్లో ఖర్చు చేయడానికి పార్లమెంటు నుండి మధ్యంతర బడ్జెట్ ద్వారా అనుమతి తీసుకోబడింది. ఇప్పుడు ఈ పూర్తి బడ్జెట్ మిగిలిన ఆర్థిక సంవత్సరానికి వర్తిస్తుంది. ఈ విధంగా, ఈ పూర్తి బడ్జెట్ ఆగస్టు 2024 నుండి మార్చి 2025 వరకు అమలులో ఉంటుంది.

# అధికారులపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫైర్

మొదటి పేజి తరువాయి



డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మధ్య జరిగిన సంభాషణల్లో పలు అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తుంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన పనులకు సంబంధించి.. సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉన్నతాధికారులు సరైన సమాధానాలు ఇవ్వడం లేదు. ఆ క్రమంలో సదరు ఉన్నతాధికారులపై మంత్రులు పవన్ కల్యాణ్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారని సమాచారం. ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమైనాయి. అందులోభాగంగా మూడోరోజు అంటే.. బుధవారం సభలో స్పీకర్ సిహెచ్ అయ్యన్నపాత్రుడు ప్రశ్నోత్తరాల సమయం చేపట్టారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సరైన సమాచారం ఇవ్వలేదు. గ్రామ పంచాయతీలకు నిధులు మళ్లింపు విషయంలో అధికారులు అందించిన సమాచారంపై పవన్ కల్యాణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు సరైన సమాధానం ఇవ్వకుండా.. పొడి పొడి సమాధానాలు చెప్పడం పట్ల మంత్రి పవన్ అభ్యంతరం తెలిపారు. ఇలాగే సమాధానాలు చెప్పాలని ఏమైనా నిబంధనలున్నాయా? అంటూ అధికారులను ఆయన ప్రశ్నించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు కచ్చితమైన సమాధానాలు ఇచ్చేలా ఉండాలని అధికారులకు ఈ సందర్భంగా పవన్ సూచించారు. ఇక ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌కు నిధులు మళ్లింపు అంశంపై అధికారులు చెప్పిన సమాధానం పట్ల మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అసహనం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీలకు నిధులు మళ్లింపు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌కు నిధుల మళ్లింపుపై పూర్తి స్థాయిలో వివరాలు అందజేయాలని మరోసారి ఉన్నతాధికారులను మంత్రులు ఆదేశించారు. మరోవైపు గత వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో గత ఐదేళ్లలో ఏ ఏ పథకాలకు ఎంత మేర నిధులు కేటాయించింది. అవి ఏ మేర క్షేత్ర స్థాయికి చేరాయి. వాటి వల్ల ప్రజలుకు ఎంత మేర ప్రయోజనం చేకూరింది అనే అంశాలపై చంద్రబాబు ప్రభుత్వం దృష్టి సారించింది. ఆ క్రమంలో మంత్రులు అడుగుతున్న ప్రశ్నలకు.. ఆ యా శాఖలకు చెందిన ఉన్నతాధికారులు కచ్చితమైన సమాధానాలు ఇవ్వడం లేదు. దీంతో ఉన్నతాధికారుల తీరుపై పలువురు మంత్రులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# 230 సీట్లు రాకుంటే మాట్లాడే హక్కు లేదా నిర్మలా జీ ?

మొదటి పేజి తరువాయి

దేశంలో వందల కోట్ల మంది పౌరులు ఉన్నారు. అంతమందీ చట్ట సభలకు వెళ్లలేరు. అలాంటిది వారి ప్రతినిధిగా గెలిచిన వారు కూడా బలమైన పార్టీలుగా ఉండాలని ఆయా పార్టీలకు వచ్చిన నంబర్ గొప్పగా ఉండాలని కొత్త లెక్కలేవే ముందుకు తెస్తున్నారా అన్న డౌట్లు అయితే కలగక మానదు. అసెంబ్లీకి ముందే ఆదేశాలు ఇవ్వాల్సింది పవన్ ఇదిలా ఉంటే కేంద్ర ఆర్థిక మంత్రి హోదాలో నిర్మాలా సీతారామ ఏడవసారి కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ మీద నెటిజన్ల నుంచి అంతా తలో విధంగా స్పందిస్తున్నారు. అది వారికి ఇచ్చిన భావ ప్రకటన స్వేచ్ఛ. ఇక పార్లమెంట్ లో ఇండియా కూటమి పార్టీలు నుంచి వచ్చి పడుతున్న ప్రశ్నలకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సహా ఎన్డీయే ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. దాంతో వారు కౌంటర్ గా మీకు వచ్చిన సీట్లు ఎన్ని అంటూ ఎకసెక్కం ఆడుతున్నారు. నిర్మలా సీతారామన్ అదే పని చేశారు. ఇండియా కూటమికి 230 సీట్ల కంటే తక్కువ వచ్చాయని నిర్మలా సీతారామన్ అంటున్నారు. అయితే దేశంలోని జనాలకు బోధపడని విషయం ఏమిటి అంటే 230 కంటే సీట్లు వచ్చిన కూటమి నుంచి ఏ ఒక్క పార్టీ మాట్లాడకూడదా అని. ఆ విధంగా ఏమైనా నిబంధనలు ఉన్నాయా అని కూడా ప్రశ్నిస్తున్నారు. 230 కంటే తక్కువ సీట్లు వస్తే మాట్లాడే హక్కు లేదా అని అంటున్నారు. ఈ దేశంలోని పౌరులు అంతా టాక్స్ పేయర్స్ గానే ఉన్నారు. ఒక విధంగా చూస్తే వారంతా హక్కుదారులే అని కూడా చెప్పాలి. మరి ఈ ప్రజలను వారి అభిప్రాయాలను కూడా బుల్డోజ్ చేయాలనుకుంటే ఎలా అన్న చర్చ కూడా వస్తోంది. ప్రజాస్వామ్యంలో బలం అంటే ఎంత మంది ప్రజలకు సంబంధించి మాట్లాడుతున్నామన్న అంశమే తప్ప సీటూ ఓట్లు లెక్క కాదు అన్నది ఉంది. కోట్లాది మంది ప్రజలకు సంబంధించిన విషయాలను చట్ట సభలలో ప్రస్తావించే సభ్యుడు పార్టీకి ఎక్కువ సీట్లు రాకపోవచ్చు. అంత మాత్రం చేత ఆయన లేవనెత్తిన అంశం పక్కకు పెట్టేస్తారా అన్నది కూడా ఆలోచించాలి. అంకెల లెక్కలు అన్నవి అధికారం అందుకోవడానికే తప్ప మరి దేనికీ కాదని కూడా గుర్తెరగాలని అంటున్నారు. చట్ట సభలలో పాలించే పక్షం ప్రతిపక్షానికి నేరుగానూ ప్రజలతో పరోక్షంగానూ జవాబుదారీగా ఉండాలి. అలాంటపుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. అలా కాకుండా బుల్డోజ్ చేసుకుంటూ పోతామని ఎవరైనా అనుకున్నా అది ఇబ్బదికరమే అవుతుంది. ఈ విషయంలో ప్రతిపక్షానికి వచ్చిన సీట్లను లెక్కలోకి తీసుకోకుండా వారు లేవనెత్తే అంశాలకే విలువ ఇవ్వాలని కోరుతున్నారు. మొత్తం మీద చూస్తే కనుక ఎవరు అధికారంలో ఉన్నా ఈ రకమైన స్ఫూర్తిని అలవాటు చేసుకుంటే ఈ ఎకసెక్కాలు సెటైర్లు ఇక మీదట వినిపించకుండా ఉంటాయని కూడా మేధావులు ప్రజాస్వామ్య ప్రియులు సూచిస్తున్నారు.



# శంషాబాద్ లో ఘరానా మోసం

### ఓలో షోరూంలో డోన్ పేమెంట్ తీసుకొని పరారైన మేనేజర్ వర్మ



శంషాబాద్ **(గౌతమ్ న్యూస్):** శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని మధుర నగర్ లో ఓ లో బైక్ షోరూం లో గల ఆరు నెలలుగా ఇదే తంతు ఓలో బైక్ షో రూమ్ లో మేనేజర్ వర్మ అడ్వాన్స్ తీసుకొని ఇవాళ




రేపు అనుకుంటూ ఆరు నెలల నుంచి తిప్పుతూ ఉన్నాడు. బాధితులు ఒక్కసారిగా ఓలో షోరూం కి ఒకసారి గా రావడంతో పారిపోయిన మేనేజర్ . దాదాపు 6 నెలలుగా 62 మంది బాధితులను మోసం చేసిన ఓలో బైక్ మేనేజర్ వర్మ. బాధితులు అందరూ లబోదిబోమని వాపోతున్నారు బాధితులు అందరూ కలసి పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఓలో బైకులకు బాధితులు అందరూ ఒకరు ఒకరు అడ్వాన్స్ ఇచ్చిన అమౌంట్ .మహమ్మద్ ఇబ్రహీం 108000. టి రవి 40.000. మహమ్మద్ ముజీబ్ 10.000. సందీప్ 40.860. చంద్రశేఖర్ 10.000. శ్రీశైలం 34.000. కమదనం సాయిలు 1.48.000 సుల్తానా బేగం 1.14.329. సింగోత్తం శ్రీను 97.000 కొత్తూరు. షాద్ నగర్ .శంషాబాద్ . ఇంకా బాధితులు అందరూ ఉన్నారు

## జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ లో కాన్ఫరెన్స్ హాల్

# ఓపెన్ జిమ్ నుప్రారంభించిన

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి **(గౌతమ్ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ హాలును మరియు ఓపెన్ జిమ్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ప్రారంభించారు.ముందుగా ఈ ప్రారంభోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో ఎస్పీ గారు పాల్గొన్నారు.జిల్లాలోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది వివిధ సందర్భాలలో సమావేశమయ్యేందుకు వీలుగా కాన్ఫరెన్స్ హాలును ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ గారు ఈ సందర్భంగా తెలియజేసారు.జిల్లా ఆర్మడ్ రిజర్వ్ విభాగానికి చెందిన అధికారులు మరియు సిబ్బందికి వ్యాయామం చేసుకునేందుకు వీలుగా ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మరియు సిబ్బంది యొక్క సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.జిల్లాలోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేసారు.అనంతరం నిర్మాణంలో ఉన్న పోలీసు అధికారుల విశ్రాంత భవనాన్ని పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి,ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, సిహెచ్ శ్రీనివాస్ మరియు సీఐలు వెంకటేశ్వర్లు,కరుణాకర్,రమేష్,శివ ప్రసాద్,సత్యనారాయణ,నాగరాజు రెడ్డి,జితేందర్,ఆర్ఐలు సుధాకర్,నరసింహారావు,కృష్ణారావు,లాల్ బాబు,పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు మరియు ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రిలిమ్స్ విద్యార్థికి చేయూత

### పేదరికం ను దూరం చేసే శక్తి చదువు కు ఉంది.

### కాకులమర్రి ప్రదీప్ బాబు.



ఏటూరునాగారం**(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు ములుగు జిల్లా వెంకటాపురం మండలం వాడగూడెం గ్రామం కు చెందిన జాడి సురేందర్ తాను పేదరికం తో బాధపడుతూ చదువుకొని ప్రిలిమ్స్ క్వాలిఫై అయినాడు. ఐఏఎస్ కావాలన్నా తన కల కోసం కోచింగ్ వెళ్లటానికో డబ్బులు లేక దాతల కోసం ప్రాధేయ పడుతున్న విషయాన్నీ తెలుసుకున్న ప్రదీప్ బాబు 20,000 రూపాయల ఆర్థిక సహాయం అందించినరు. ఈ సందర్భంగా ప్రదీప్ బాబు మాట్లాడుతూ, పేదరికం ను జయించుకుంటూ ఇక్కడ వరకు వచ్చిన నీవు, పూర్తి దృష్టి చదువు పై పెట్టి ఉన్నత వాడిగా ఎదగాలని, జిల్లా కు మంచి పేరు తీసుకోరావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో తాడూరి రఘు, గండపల్లి నర్సయ్య, కాకులమర్రి భాస్కర్, వెంకటాపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ ఆర్టీసీ డిఎం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

### వరంగల్ 2 డిపో డిఎం వి.జ్యోత్స్న.



ఏటూరునాగారం **(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: గురువారం (నేడు) 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వరంగల్ 2 డిపో మేనేజర్ వి. జ్యోత్స్న తెలిపారు.గురువారం నేడు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని ఆమె తెలిపారు. వరంగల్ 2డిపో పరిధిలోని ములుగు జిల్లా ప్రయాణికులు తమ సమస్యలను నేరుగా తెలపవచ్చని.. సలహాలు, సూచనలు కూడా ఇవ్వొచ్చని ఆమె కోరారు .99592 26048 ఫోన్ నెంబర్ ద్వారా ప్రజలు మాట్లాడొచ్చని కావున ఈ అవకాశం సద్వినియోగం చేసుకొనగలరని డిపో మేనేజర్ వి. జ్యోత్స్న తెలియజేశారు.

## కేంద్ర మంత్రి పదవికి కిషన్ రెడ్డి రాజీనామా చేయాలి......



### బుద్ద భాగ్యరాజ్...

మెదక్**(గౌతమ్ న్యూస్):** బిజెపికి 8 ఎంపీ సీట్లు ఇచ్చిన తెలంగాణ ప్రజలకు నరేంద్ర మోడీ సర్కార్ మోసం చేసిందని దానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుద్ద భాగ్యరాజ్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమరావతి అభివృద్ధికి 15 వేల కోట్లు ప్రత్యేక సహాయంగా కేటాయిస్తూ తెలంగాణకు ఎలాంటి నిధులు కేటాయించకపోవడం "కన్నతల్లి ఆంధ్రప్రదేశ్ -సవతి తల్లి తెలంగాణ " అనడానికి నిదర్శనమని బుద్ద భాగ్యరాజ్ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు మోడీ ప్రభుత్వానికి సరైన సమయంలో తెలంగాణ ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఘాటుగా స్పందించారు.

# సింగరేణి కాంట్రాక్ట్ సిబ్బందికి రూ.30 లక్షల ప్రమాద బీమా సౌకర్యం

### సింగరేణి చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ .బలరాం.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి **(గౌతమ్ న్యూస్):** సింగరేణి కాంట్రాక్ట్ సిబ్బందికి రూ.30 లక్షల ప్రమాద బీమా ధీమా హెచ్డీఎఫ్సీ ద్వారా ఈ సౌకర్యం వర్తింపు పొరుగు సేవల సిబ్బంది సౌకర్యార్థం కొత్తగూడెం, ఎస్టీపీపీల్లో ఈఎస్ఐ ఆసుపత్రుల ఏర్పాటుకు కృషి ప్రతీ ఒక్కరి ఖాతాల్లోనూ సీఎంపీఎఫ్ జమ చేసేలా చర్యలుఆగస్టు నుంచి వెబ్ పోర్టల్ ద్వారా కాంట్రాక్టు సిబ్బంది మస్టర్ల బుకింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల సంక్షేమంపై సీఎండీ ఎన్.బలరామ్ సింగరేణి భవన్ లో ప్రత్యేక సమీక్ష,సింగరేణిలో పని చేస్తున్న దాదాపు 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పించేందుకు వీలుగా 30 లక్షల రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయాన్న వర్తింపజేస్తున్నామని హెచ్ డీ ఎఫ్ సీ శాలరీ అకౌంట్ కలిగి ఉన్న ప్రతీ కాంట్రాక్ట్ ఉద్యోగికి ఇది అమలు జరుగుతుందని చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. సింగరేణి భవన్ లో ఆయన కాంట్రాక్ట్ ఉద్యోగుల సంక్షేమంపై సంస్థ డైరెక్టర్లు, ఏరియా జీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రమాద బీమా సదుపాయం వర్తించడానికి ప్రతీ కాంట్రాక్ట్ ఉద్యోగి హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంక్ లో శాలరీ అకౌంట్ కలిగి ఉండాలని.. ఈ విషయంలో ఏరియా జీఎంలు సంబంధిత కాంట్రాక్టర్ల ద్వారా వారికి అవగాహన కలిగించాలని ఆదేశించారు. ఇప్పటికే సింగరేణి ఉద్యోగుల కోసం ఎస్ బీ ఐ, యూనియన్ బ్యాంక్ల ద్వారా కోటి రూపాయల ప్రమాద బీమా పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించామని.. అలాగే కాంట్రాక్టు కార్మికుల సంక్షేమం కోసం హెచ్ డీ ఎఫ్ సీతోనూ ఒప్పందం చేసుకుని 30 లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తింపజేసేలా కృషి చేయడం జరిగిందన్నారు. అలాగే ఇతర ప్రభుత్వ రంగ బ్యాంక్ల ద్వారా రూ.50 లక్షల వరకు ప్రమాద బీమా సదుపాయాన్ని కాంట్రాక్టు ఉద్యోగులకు వర్తింపజేసేందుకు కూడా ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబ సభ్యుల సామాజిక, ఆర్థిక భద్రత చర్యల్లో భాగంగా వీటిని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి ఆసుపత్రులలో వైద్య సేవలు అందిస్తున్నామని,అయితే వారి కుటుంబ సభ్యులకు, పిల్లలకు కూడా ఆరోగ్య సేవలు అందించే విషయంపై ఈఎస్ఐ(ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్) ఆసుపత్రుల ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరుగుతున్నట్లు తెలిపారు. మొదటగా కొత్తగూడెం, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం(ఎస్టీపీపీ) లలో ఈఎస్ఐ ఆసుపత్రుల ద్వారా కాంట్రాక్టు ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. కార్మిక చట్టాలు, కోర్టు దిశా నిర్దేశం ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులందరికీ తప్పనిసరిగా పీఎఫ్, సీఎంపీఎఫ్, పింఛన్ కోసం జీతంలో కొంత రికవరీ చేసి.. కాంట్రాక్టర్ల ద్వారా అంతే మొత్తాన్ని కలిపి వారి ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుందని.. ఇది తప్పనిసరిగా అమలు జరిగేలా చూడాలన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల జీతాలు, పీఎఫ్, సీఎంపీఎఫ్ చెల్లింపులు సకాలంలో సంక్రమంగా జరిగేందుకు వీలుగా వారికి సంబంధించిన మస్టర్లను కూడా వెబ్ అప్లికేషన్ ద్వారా నమోదు చేసే ప్రక్రియను చేపడుతున్నట్లు ఆయన వివరించారు. వచ్చే నెల మొదటివారం నుంచి దీన్ని అమలు లోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. దీనివల్ల వారి మస్టర్ల నమోదు ఆధారంగా జీతాలు , పీఎఫ్, సీఎంపీఎఫ్ చెల్లింపులు సంక్రమంగా జరిగి వారి ఖాతాల్లోకి జమ చేసే వీలుంటుందన్నారు. సమావేశంలో కొత్తగూడెం నుంచి డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు(ఈ అండ్ ఎం), ఎన్.వి.కె.శ్రీనివాస్ (ఆపరేషన్స్, పర్సనల్), జి.వెంకటేశ్వరరెడ్డి, కార్పోరేట్ జీఎంలు, సింగరేణి భవన్ నుంచి జీఎం(కో ఆర్డినేషన్) జి.దేవేందర్ పాల్గొన్నారు.

# తెలంగాణ లెదర్ పార్కుల భూములను కాపాడి పరిశ్రమలు స్థాపించాలని

### రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనరసింహను కలిసిన. తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ రాష్ట్ర నేతలు డా.ఆరేపల్లి రాజేందర్, కూసపాటీ శ్రీనివాస్ మాదిగ.






భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** తెలంగాణ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ని, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని కలిసి వినతి పత్రాన్ని అందజేసిన తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ ఆరెపల్లి రాజేందర్, కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్ అన్ని పార్టీల శాసనసభ పక్ష నేతలను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 23 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో తెలంగాణకు ఫిబ్రవరి 13వ తారీఖున అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన రెండు మెగా పార్కులను వెంటనే ప్రారంభించి ట్రైనింగ్ పొందిన ఆర్టీజన్స్ తో పాటు దళిత , మాదిగ, మాదిగ ఉప కులాల యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని ఉమ్మడి జిల్లాలలో ఉన్న LIDCAP భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని ఈమధ్య ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల కోసం సర్వేలో కోసం LIDCAP భూములను పరిశీలించినట్లు తెలిసింది. వారికి వేరే భూములను కేటాయించి స్కూలు నిర్మించాలి. దయచేసి ప్రభుత్వం మాదిగలకు కేటాయించిన భూములను మాదిగలకే ఉపయోగించి పరిశ్రమలు స్థాపించి దశల వారీగా రాష్ట్రమంతట లెదర్ పరిశ్రమలు స్థాపించి నూతన టెక్నాలజీకి అనుగుణంగా పరిశ్రమలు స్థాపించి యువతకి ఉద్యోగ, ఉపాధి కల్పించాలని కోరారు అదేవిధంగా దీనికి సపరేట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రస్తుత TGLIPC కి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి చైర్మన్ మరియు డైరెక్టర్లను నియమించి 1200 కోట్ల బడ్జెట్ కేటాయించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగ, మాదిగ ఉప కులాలను పారిశ్రామికంగా అభివృద్ధి చెందేవిధంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తరపున ఐటీ పరిశ్రమ లో శాఖ మంత్రి శ్రీధర్ బాబు కి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కి వినతి పత్రాలు సమర్పించాక శ్రీధర్ బాబు ఈ విషయాన్ని అసెంబ్లీలో చర్చిస్తామని దామోదర రాజనర్సింహ గారు సీఎం కి నోట్ రాస్తానని ప్రకటించారు. మరియు బిజెపి ఎల్పీ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కి ,కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి ని కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ అంశంపై అసెంబ్లీ సమావేశాలలో బిజెపి ఎల్పీ తరుపున ప్రశ్నలను లేవనెత్తుతామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మొలుగు రాజు , యాట సురేష్, వనపర్తి వెంకట్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలలో తెలంగాణను నెంబర్ వన్ చేస్తా!!

### ప్రతి జిల్లాలో క్రీడ మైదానాలకు స్థలం కేటాయిస్తాం!! రాష్ట్ర తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ శివసేన రెడ్డి వెల్లడి!!









నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో క్రీడా రంగాన్ని బలోపేతం చేసి రాబోయే రోజుల్లో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చి దిద్దుతానని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ కొత్త కాపు శివసేన రెడ్డి అన్నారు, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ఆయన తన సొంత వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన సన్మాన సభకు హాజరయ్యారు, ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలం పాటు ఈ రాష్ట్రంలో క్రీడా రంగాన్ని కనుమార్గ ఏవిధంగా భ్రష్టు పట్టిందని క్రీడల పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడమే ఈ తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులు యువత అన్ని రంగాల్లో వెనుకబడిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి మేరకు ఈ రాష్ట్రంలో క్రీడా రంగాన్ని ఎంతో అభివృద్ధి చేయడమే కాక ప్రతి జిల్లా కేంద్రంలో 50 ఎకరాల స్థలాన్ని క్రీడా మైదానాల కోసం కేటాయించే విధంగా కృషి చేస్తానని గతంలో ఉన్న మైదానాలను క్రీడా రంగాన్ని ఒకపక్క బలోపేతం చేస్తూ మరోపక్క కొత్త వరవడితో క్రీడా రంగాన్ని పూర్తిస్థాయిలో బలంపితం చేయడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు, గతంలో ఉన్న పాత క్రీడా మైదానాలను పునర్జీవం పోయడమే వినియోగంలోకి తీసుకు వస్తానని అంతేకాక స్పోర్ట్స్ రంగాన్ని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పూర్తిస్థాయిలో బలోపేతం చేయడమే తమ లక్ష్యమని ముఖ్యంగా వనపర్తి జిల్లాకు క్రీడారంగం లో ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తానని ఆయన సందర్భంగా హామీ ఇచ్చారు, కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పది సంవత్సరాలపాటు టిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఎన్నో ఒడిదుడుకులు ఆటంకాలు వేధింపులకు గురైన కార్యకర్తలను ఆదుకుంటామని పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆయన అన్నారు, కరడు కట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఆదుకుంటూ వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన సందర్భంగా అన్నారు , అనంతరం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఇంత దుర్మార్గమైన బిజెపి ప్రభుత్వాన్ని ఈ రాష్ట్రంలో స్థానం లేదని ఆయన ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు, తెలంగాణ రాష్ట్రంలో గత పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా గెలిపించకుండా తెలంగాణ ప్రజలు బిజెపి పార్టీని 8 పార్లమెంటు స్థానాల్లో గెలిచిన కూడా ఈ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులో అన్యాయం చేశారని ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆరోపించారు, తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యులతో పాటు బిజెపి తెలంగాణలో గెలిచిన ఎనిమిది మంది ఎంపీలు ఢిల్లీలోని జంతర్మంతర్ దగ్గర ధర్నా చేయాలని ఇందుకోసం ఈ రాష్ట్రంలో బిజెపి పార్టీ నుంచి గెలిచిన ఎంపీలు ప్రజల పక్షాన ధర్నా చేసి బడ్జెట్ కేటాయింపులో జరిగిన అన్యాయాలను ఎండగట్టి బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు, బిజెపి పాలిత రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయించుకొని ఈ రాష్ట్రం పైన ఎందుకు చిన్నచూపు చూశారని దీనికి సమాధానం ఈ రాష్ట్రంలో గెలిచిన ఎనిమిది మంది బిజెపి ఎంపీలు ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు,

# దామరవంచ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన బానోత్ హేమంత్ నాయక్



గూడూరు **(గౌతమ్ న్యూస్):** మండలంలోని దామరవంచ శివారులోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా బానోత్ హేమంత్ నాయక్ బాధ్యతలు స్వీకరించారు. నూతన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,ఇ.యం.ఆర్.యస్. కొత్తగూడ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా పనిచేస్తూ గ్రేడ్ - ప్రిన్సిపల్ ప్రమోషన్ పై దామరవంచ పాఠశాల మరియు కళాశాలకు రావడం జరిగిందని తెలుపుతూ గతంలో భద్రాచలం, చింతూరు, పాఠశాలలో పనిచేసినట్లు తెలిపారు. గత ఐదు సంవత్సరాలు ఇంచార్జి ప్రిన్సిపాల్ గా పని చేసిన ముత్తయ్య సార్, వైస్ ప్రిన్సిపాల్ జి అశోక్ సార్ గారు, అధ్యాపక బృందం, మరియు విద్యార్థులు ప్రత్యేకంగా ఆహ్వానించారు.

# 4 ఇంక్లైన్ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కూర్చునే బల్లలు అందజేసిన

## సింగరేణి పీవీకే 5 ఇంక్లైన్ గని ఉద్యోగులు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో గత కొన్నేళ్లుగా కొత్తగూడెం ఏరియా సింగరేణి పీవీకే గని ఉద్యోగులు అందరూ కలిసి సహాయ కార్యక్రమాల నిమిత్తం కొంత నిధిని జమ చేస్తూ పలు విధాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో చుంచుపల్లి మండలం పరిధిలోని 4ఇంక్లైన్ గ్రామంలో బుధవారం విద్యార్థులకు కూర్చునే బల్లలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగ చదువుకుని ప్రయోజకులు కావాలని తద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఆకాక్షించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో తమ వంతు సహాయం సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమం లో గని వెల్ఫేర్ ఆఫీసర్ అజయ్ కుమార్, ఏఐటియుసి పిట్ సెక్రెటరీ హుమాయూన్, ఐఎన్టియుసి ఫిట్ సెక్రెటరీ చిలక రాజయ్య, సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, హెచ్ఎంఎస్ బాధ్యులు ఆసిఫ్, ఏఐటీయూసీ పిట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ నాగేశ్వరరావు, సకినాల సమ్మయ్య, సొప్పరి సుధాకర్, గొర్రె రాజయ్య, స్కూల్ మేడం పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ నీ మర్యాదపూర్వకముగా కలిసిన బయ్యారం ఎస్ఐ కే.తిరుపతి



బయ్యారం **(గౌతమ్ న్యూస్):** 2020 ఎస్ఐ బ్యాచ్ కు చెందిన కే.తిరుపతి గతంలో కేసముద్రం,డోర్నకల్ ఎస్ఐ గా విధులు నిర్వహించి ఆదివారం బయ్యారం మండల సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వికరించిన అనంతరం బుధవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బయ్యారం మండల ప్రజలు శాంతి భద్రతల విషయంలో పోలీస్ సిబ్బందికి సహాయ సహాకారాలు అందించాలని కోరారు.శాంతి భధ్రతల విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదని తెలిపారు.తుఫాను ప్రభావంతో ప్రజలు అవసరం ఉంటే తప్ప బయటకు వెళ్ల కూడదని జలపాతాలు,నీటి ప్రవాహాల వద్దకు యువత వెళ్లి ప్రమాదలకు గురి కావొద్దని పిలుపునిచ్చారు.

# పెద్దవాగు ప్రాజెక్టు రైతుబాదితులను ఆదుకోవాలి

## రైతుసంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : అశ్వారావుపేట పెద్దవాగు ప్రాజెక్టుకు గండిపడి పంటలు, పంటపొలాలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐకెఎస్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం భద్రాద్రి జిల్లా కార్యదర్యదర్శి ముత్యాల విశ్వనాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సంఘం ప్రతినిధి బృందం ఐడిఓసిలో సంబంధిత జిల్లా అధికారులను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా విశ్వనాథం మాట్లాడుతూ ప్రాజెక్టుకు గండి పడిన ఘటనలో 'సుమారు 16500 ఎకరాలమేర రైతులు తమ పంటలను నష్టపోయారని, భూముల్లో ఇసుక మేటలు వేయడంతో సాగుకు పనికిరాకుండా పోయాయన్నారు. ప్రాజెక్టుకు గండ పడటానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25000ల నష్టపరిహారం అందించాలని, ఇసుక మేటలు వేసిన భూములను ప్రభుత్వమే మేటలు తొలగించి రైతులకు అప్పగించాలని కోరారు. సమీప గుమ్మడపల్లి, కొత్తూరు గ్రామాలకు చెందిన 55 కుటుంబాలు ఎండ్లతోపాటు సర్వస్వము కోల్పోయారని మైదాన ప్రాంతంలో పక్కాగృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గోదావరి పరివాహక ప్రాంతాలు ముంపుకు గురై పత్తి, వరి, వరి నార్లు నీటమునిజ రైతులకు నష్టం వాటిల్లిందని, తక్షణమే సర్వే నిర్వహించి పరిహారం అందించాలని కోరారు. ప్రతినిధు బృందంలో సంఘం జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, వీసం శెట్టి పూర్ణచంద్రరావు, బండి నాగేశ్వరరావు, శనిగరపు శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, పాషా తదితరులు వున్నారు.

# కేంద్ర బడ్జెట్లో గిరిజనులకు అన్యాయం



కురవి **(గౌతమ్ న్యూస్):** ప్రతినిధి డి యస్ రమేష్. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో గిరిజన సంక్షేమానికి భారీగా పెంచినట్టు అంకెలు గారడి చేసి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిందని టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాలోత్ రమేష్ నాయక్ , ఒక ప్రకటనలో ఆరోపించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రసంగంలో అవాస్తవాలు మాట్లాడారని అన్నారు.గిరిజన సంక్షేమానికి గతేడాది 7273 కోట్లు కాగా ఈ ఏడాది బడ్జెట్లో ఏకంగా 13000 కోట్లు కేటాయించినట్టు చెప్పడం పార్లమెంటు సాక్షిగా గిరిజన సమాజాన్ని తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు. గతేడాది బడ్జెట్లో 12461 కోట్లు కేటాయించిన వాస్తవాన్ని చెప్పకుండా సవరించిన అంచనా 7273 కోట్లు మాత్రమే చెప్పి అంకెల గారడీకి పాల్పడిందన్నారు. గిరిజనుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించామని నమ్మించే ప్రయత్నం చేసిందన్నారు. కేవలం 539 కోట్లను మాత్రమే పెంచి ఈ ఏడాది బడ్జెట్లో 13 వేల కోట్లు కేటాయించిందని తెలిపారు. గిరిజన తెగల్లో నిరుద్యోగం,ఉపాధి లేమి తీవ్రస్థాయిలో పెరిగిన నేపథ్యంలో వారికి ఎన్ఎస్ఎఫ్డీసి ద్వారాఆర్థిక అభివృద్ధికి రుణాలు ఇచ్చి తోడ్పడాల్సిన కేంద్ర ప్రభుత్వం అరవకరానిధులతో మరింత పేదరికంలోకి నెట్టే విధంగా ఉందన్నారు. ములుగులో గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎన్నికల ముందు గొప్పగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం భవనాలు, ఉద్యోగులు, విద్యార్థులకు ప్రవేశాలు కల్పించకుండానే బడ్జెట్లో ఒక్క రూపాయి కేటాయించకుండా సెంట్రల్ యూనివర్సిటీ గ్రాంట్లలో విలీనం చేశామని చెప్పడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. గిరిజన ప్రాంతంలో ఏర్పాటు చేస్తామన్న బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని నిర్మించలేమని చేతులెత్తేయడం గిరిజనులకు ద్రోహం చేయడమేనని అన్నారు. గిరిజన తెగల ఉనికికే ప్రమాదం ఏర్పడుతున్న నేపథ్యంలో అత్యంత వెనుకబడిన గిరిజన తెగల అభివృద్ధికి గత బడ్జెట్లో 256 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా కోత పెట్టడం అత్యంత విషాదకరమైన అంశమని ఆవేదన వ్యక్తం చేశారు.

# వనపర్తి లో శివసేనారెడ్డి భారీ ర్యాలీ

## ఘనంగా సన్మాన సభ



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో **(గౌతమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కొత్త కాపు శివసేనారెడ్డి సొంత జిల్లా వనపర్తిలో బుధవారం ఏర్పాటుచేసిన సన్మాన సభ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు, బుధవారం ఉదయం శివసేన రెడ్డి స్వగ్రామం వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో పెద్దల ఆశీర్వాదాలు దేవాలయంలో



పూజలు నిర్వహించి అదేవిధంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు, అనంతరం వనపర్తి పట్టణంలో మర్రికుంట దగ్గరికి ఉదయం 10 గంటలకు చేరుకున్నారు, వనపర్తి నియోజకవర్గ ప్రజలు మరియు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కూడా మర్రికుంట దగ్గర ఘన స్వాగతం పలికారు,మర్రికుంట నుంచి భారీ ర్యాలీ ప్రారంభించారు, ఈ ర్యాలీ కొత్త బస్టాండు మీదుగా రాజీవ్ గాంధీ విగ్రహం వరకు ర్యాలీ తో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల సమర్పించినతర్వాత అక్కడినుంచి ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల సమర్పించి అక్కడి నుంచి నేరుగా వనపర్తి జిల్లా కేంద్రం సమీపంలోని కొత్తకోట రోడ్డు రాజనగరం లో ఉన్న శ్రీకృష్ణ మున్నూరు రవి ఫంక్షన్ హాల్ లో సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, ఆధ్వర్యంలో జరిగింది, ఈ కార్యక్రమానికి వనపర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు మన ప్రియతమ శాసనసభ్యులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు, సన్మాన కార్యక్రమం తర్వాత అందరికీ భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు,


# పెండింగ్ లో ఉన్న రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలి

- బకాయిల్లో విద్యారంగం.....
- రియంబర్స్ కు స్పందన కరువు....
- ప్రభుత్వాలు మారిన మారని విద్యారంగం వ్యవస్థ........
- రియంబర్స్మెంట్ ఫీజులు రాక అవస్థకు గురవుతున్న విద్యార్థులు....
- ఇబ్బంది పడుతున్న సుమారు 16 లక్షల మంది విద్యార్థులు......
- కొన్ని కాలేజీలు విద్యార్థుల దగ్గర్నుంచి ఫీజుల వసూళ్లు......
- ఫీజు కట్టకపోతే సర్టిఫికెట్లను ఇచ్చేది లేదు.
- ఫీజులు కట్టలేక విద్యార్థులు చదువులకి మధ్యలోనే స్వస్తి చెబుతున్నారు......
- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.





బయ్యారం **(గౌతమ్ న్యూస్):** ప్రభుత్వాలు మారిన పేద విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ సకాలంలో అందించడం లేదు. 8 ఏళ్లుగా పేద వి ద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడం లేదు. సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్ కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు సుమారు 8213.57 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఫీజు రియాబర్స్మెంట్ పై ఆశలు పెట్టుకుని ప్రైవేట్ కాలేజీలలో చేరుతున్న విద్యార్థులకు చుక్కే ధారవుతోంది. ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు వారిని ముప్పుతిప్పలు పెడుతున్నాయి. డిగ్రీ ఇంటర్ అయిపోయిన విద్యార్థులకు మొత్తం ఫీజు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని చెబుతున్నాయి. ఈక్రమంలో ఫీజులు కట్టలేక కొందరు అర్ధాంతరంగా చదువు మానేస్తుంటే మరికొందరు అప్పులు చేసి ఎలాగో అలా కట్టేస్తున్నారు. బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అరకొర నిధులు టీచర్ల సరిపోవడం లేదు. ఫీజ్ రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ కలిసి ఎనిమి దేళ్లగా 8214.57 కోట్లు బకాయిలు ఉండటం వలన విద్యారంగం పట్ల ఈ ప్రభుత్వం మీరు ఎలా ఉందో అర్థం అవుతుంది. సంవత్సరాల వారిగా చూస్తే 2018-19 సంవత్సరానికి (270)కోట్లు, 2019.20, (300) కోట్లు, 2020.21, (1,872) కోట్లు, 2021 22(2,150) కోట్లు 2022.23,(1,811) కో ట్లు, 2023.24.(1811)కోట్లు వరకు పెండింగ్ లో ఉన్నాయి. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలల్లో రూపాయలు 8000 కోట్ల వరకు ఉన్నాయి. 2023 2024 లో నూతన ప్రభుత్వం విద్యారంగానికి రూ21877 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. అంటే అస్తవ్యస్త ఉన్న ప్రభుత్వ విద్యారంగానికి ఈ నిధులు సరిపోయే పరిస్థితి లేదు. అసలు కేటాయించిన నిధులలో ఎన్ని విడుదల చేస్తారన్నది ఒక సందేశమైతే వచ్చేయడాది ఫీజు రియంబర్స్మెంట్ సర్దుబాటు చేస్తారన్నది మరో సందేశం. ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను మూడు నెలలకు ఒకసారి వాయిదాల పద్ధతిలో చెల్లించేలా గత ప్రభుత్వం మార్గదర్శకాలను తీసుకొచ్చింది. దాని ప్రకారం విద్య సంవత్సరం ప్రారంభంలో 25% మధ్యలో 50 శాతం చివర్లో 25% ఇస్తామని పేర్కొంది. కానీ ఈ విధానాన్ని పాటించడం లేదు. ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిల చెల్లింపులలో భాగంగా ఆయా కళాశాలలకు ప్రభుత్వం ఏడాది క్రితం నిర్దేశిత మొత్తాలతో టోకెన్లను జారీ చేసింది కానీ ఇంతవరకు ఈ కొత్త ప్రభుత్వం ఆ నిధులను విడుదల చేయలేదు ఫలితంగా రాష్ట్రంలో సుమారు 16 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇదే సమయంలో తాము కళాశాలలను నిర్వహించలేక పోతున్నామని యాజమాన్యాలు గగ్గోలు పెడుతున్నాయి కొన్ని కాలేజీలు విద్యార్థుల దగ్గర్నుంచి ఫీజులను వసూలు చేసుకుంటున్నారు. ఫీజు కట్టకపోతే సర్టిఫికెట్లను ఇచ్చేది లేదని చెబుతున్నాయి. దీంతో కొందరు విద్యార్థులు చదువులకి మధ్యలోనే స్వస్తి చెపుతున్నారు. ఫీజ్ రెగ్యులర్టీ కమిటీ ప్రతి మూడేళ్లకు ఒకసారి ప్రతి విద్యా కోర్సులతోపాటు ఇతర కోర్సులకు ఫీజు పెంచుతుంది కానీ ఈ సర్కారు మాత్రం ఆ మేరకు ఫీజు రియంబర్స్మెంట్ తోపాటు విద్యార్థులకు అందించే ఉపకార వేతనాలకు పెంచడం లేదు. విద్యరంగానికి 30% బడ్జెట్ను కేటాయించాలి పెండింగ్ లో ఉన్న ఫీజ్ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి భాను దేవేందర్ అన్నారు. స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ ఫీజులను విడుదల చేసి విద్యారంగానికి 30 % శాతం నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.



# కేంద్ర బడ్జెట్లో గిరిజనులకు అన్యాయం



కురవి **(గౌతమ్ న్యూస్):** ప్రతినిధి డి యస్ రమేష్. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో గిరిజన సంక్షేమానికి భారీగా పెంచినట్టు అంకెలు గారడి చేసి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిందని టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాలోత్ రమేష్ నాయక్ , ఒక ప్రకటనలో ఆరోపించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రసంగంలో అవాస్తవాలు మాట్లాడారని అన్నారు.గిరిజన సంక్షేమానికి గతేడాది 7273 కోట్లు కాగా ఈ ఏడాది బడ్జెట్లో ఏకంగా 13000 కోట్లు కేటాయించినట్టు చెప్పడం పార్లమెంటు సాక్షిగా గిరిజన సమాజాన్ని తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు. గతేడాది బడ్జెట్లో 12461 కోట్లు కేటాయించిన వాస్తవాన్ని చెప్పకుండా సవరించిన అంచనా 7273 కోట్లు మాత్రమే చెప్పి అంకెల గారడీకి పాల్పడిందన్నారు. గిరిజనుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించామని నమ్మించే ప్రయత్నం చేసిందన్నారు. కేవలం 539 కోట్లను మాత్రమే పెంచి ఈ ఏడాది బడ్జెట్లో 13 వేల కోట్లు కేటాయించిందని తెలిపారు. గిరిజన తెగల్లో నిరుద్యోగం,ఉపాధి లేమి తీవ్రస్థాయిలో పెరిగిన నేపథ్యంలో వారికి ఎన్ఎస్ఎఫ్డీసి ద్వారాఆర్థిక అభివృద్ధికి రుణాలు ఇచ్చి తోడ్పడాల్సిన కేంద్ర ప్రభుత్వం అరవకరానిధులతో మరింత పేదరికంలోకి నెట్టే విధంగా ఉందన్నారు. ములుగులో గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎన్నికల ముందు గొప్పగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం భవనాలు, ఉద్యోగులు, విద్యార్థులకు ప్రవేశాలు కల్పించకుండానే బడ్జెట్లో ఒక్క రూపాయి కేటాయించకుండా సెంట్రల్ యూనివర్సిటీ గ్రాంట్లలో విలీనం చేశామని చెప్పడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. గిరిజన ప్రాంతంలో ఏర్పాటు చేస్తామన్న బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని నిర్మించలేమని చేతులెత్తేయడం గిరిజనులకు ద్రోహం చేయడమేనని అన్నారు. గిరిజన తెగల ఉనికికే ప్రమాదం ఏర్పడుతున్న నేపథ్యంలో అత్యంత వెనుకబడిన గిరిజన తెగల అభివృద్ధికి గత బడ్జెట్లో 256 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా కోత పెట్టడం అత్యంత విషాదకరమైన అంశమని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన గత పదేళ్లకాలంలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఒక్క కొత్త పథకాన్ని ప్రకటించకపోగా కేంద్ర బడ్జెట్లో గిరిజనుల జనాభా నిష్పత్తి ప్రకారం కేటాయించిన సబ్ ప్లాన్ నిధులను సైతం దారి మళ్ళించిందని ఆరోపించారు. సబ్ ప్లాన్ కు గత బడ్జెట్లో 102 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో 1 లక్షా 19 వేల కోట్లు కేటాయించగా ఇందులో కేవలం 25 శాతం నిధులను మాత్రమే ఖర్చు చేసి మొత్తం ఖర్చు చేశామని దొంగ లెక్కలు చూపుతున్నారన్నారు. ఈ ఏడాది సబ్ ప్లాన్ కింద 1 లక్షా 24 వేల కోట్లు కేటాయించిందని సబ్ ప్లాన్ నిధులు నేరుగా గిరిజనుల అభివృద్ధికే ఖర్చు చేయాలని ఇతర జనరల్ పథకాలకు దారి మళ్లించకూడదని రాజ్యాంగ నియమాలు ఉన్న వాటిని పరిగణలోకి తీసుకోకుండా కార్పొరేట్లకు రాయతీలు ఇవ్వడానికి వేలకోట్లు దారి మళ్ళిస్తున్నదని అన్నారు.

**అభినందనలతో..**
**మాలోత్ రమేష్ నాయక్**
**టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్**
**కురవి మండలం ఇంచార్జ్**

# జాతీయ కరాటే పోటీల బ్రోచర్ ఆవిష్కరణ



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : వచ్చేనెల ఆగస్టు 18వ తేదీన నల్గొండ జిల్లా భువనగిరిలో జరిగే జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీల బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఇక్కడ కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం గ్రౌండ్ నందు ఏర్పాటు చేయగా సీనియర్ కరాటే మాస్టర్లు , జాతీయ స్థాయి పోటీలకు సాంకేతిక సలహాదారులు, జిల్లా క్రీడా సంఘాల ప్రతినిధులు పి.కాశీ హుస్సేన్ , ఇ.మొగిలి ,ఐ. ఆదినారాయణ, జాతీయ కరాటే పోటీల బ్రోచర్ నీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ కుంగ్ ఫు - కరాటే మాస్టర్ పి. కాశీ హుస్సేన్ మాట్లాడుతూ ఆగస్టు నెల 18వ తేదీన భువనగిరిలో జరుగుతున్న జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీలలో దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో క్రీడాకారులు పాల్గొంటున్నారని క్రీడాకారులకు భోజన వసతి సౌకర్యాలను కల్పిస్తున్నారని అదేవిధంగా జిల్లాకు చెందిన క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలనిఈ పోటీలను విజయవంతం చేయాలని కాశీ హుస్సేన్ కోరారు. జాతీయ కరాటే పోటీల నిర్వహకులు కరాటేమాస్టర్లు కే శివకోటి ఎం .శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన .ఈ కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్,సీనియర్ మాస్టర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇ.మొగిలి, సీనియర్ కరాటే మాస్టర్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుఐ.ఆదినారాయణ,జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్,జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి స్వాతిముత్యం, జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.నిహారిక,జాతీయ కరాటే పోటీల నిర్వహకులు సీనియర్ మాస్టర్లు కే .శివకోటి, ఎం. శ్రీనివాసు, కుంగ్ ఫు మాస్టర్ బి.సాగర్, అథ్లెటిక్స్ కోచ్.మల్లికార్జున్, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మానుకోటలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించిన

### మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి





మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అభిమానులు, భారాసా కార్యకర్తలు కేక్ కట్ చేసి, మొక్కలు నాటి, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జై కే.టి.ఆర్, జై జై కేటీఆర్ అంటూ నినాదాలు చేశారు. రాష్ట్రానికి, పార్టీకి ఇలాంటి గొప్ప నాయకుడి సేవలు ఎప్పటికీ అవసరమేనని, కేటీఆర్ వెంటే పార్టీకి అండగా ఎప్పటికీ ఉంటామని కార్యకర్తలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నేతలు పర్కాల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, జిల్లా యూత్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దైవ కృప వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ

### మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి



మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ మున్సిపాలిటీ 23వ వార్డులో వార్డు కౌన్సిలర్ మార్నేని శ్రీదేవి రఘు ఆధ్వర్యంలో దైవ కృప వెల్ఫేర్ సొసైటీ వారు నిర్వహిస్తున్నటువంటి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంలోని మహిళలకు శిక్షణకు అవసరమైన మెటీరియల్స్ ను వార్డ్ కౌన్సిలర్ మార్నేని శ్రీదేవి రఘు వారి సొంత ఖర్చులతో కొనుగోలు చేసి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి మరియు వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న ల చేతులమీదుగా మహిళలకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మహిళలందరూ ఇటువంటి అవకాశాల్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ప్రతి మహిళ తమ కాళ్ళపై తాము నిలబడి ఆర్థికంగా బలోపేతం అయితే ఆ కుటుంబం ఉన్నత స్థితికి చేరుకుంటుందని వారి పిల్లల భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని తెలియజేసినారు. శిక్షణ పొందుతున్న మహిళలకు ప్రభుత్వం తరఫున లబ్ధి చేకూరే విధంగా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దైవ కృప వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ లోకేష్, మున్సిపల్ కౌన్సిలర్ మారినేని శ్రీదేవి రఘు, దౌలాగర్ శంకర్, అంబాల శివ, కర్పూరపు గోపి, మార్నేని కిరణ్, పులి శెట్టి సంపత్, జరుపుల బాలు, యశ్వంత్, మహిళలు వేల్పుల నాగలక్ష్మి, సలీమా, భారతి, మేక వాణి, రోజా, కళ్యాణి, రజిత, మౌనిక, శ్రీలత, జ్యోతి, జవేరియా, హస్మ, ఆఫ్రిన్, స్నేహ, దివ్య, దనలక్ష్మి, భవాని మరియు ప్రోగ్రాం ట్రైనర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి ఇంటికి తిరిగి జ్వర సర్వే నిర్వహించిన

### సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్





మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** బుధవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కళావతి భాయ్ ఆదేశాల మేరకు కృష్ణ కాలనీ సబ్ సెంటర్ నందు నిర్వహించిన సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్. సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించి అదేవిధంగా ఇంటి ఇంటికి తిరిగి జ్వర సర్వే ను కూడా పరిశీలించడం జరిగింది. జ్వరం వచ్చిన వారిని నమోదు చేసుకొని దగ్గర్లో ఉన్నటువంటి బస్తీ దావకాన కానీయండి, పి.హెచ్.సి కానివ్వండి, అలాగే గవర్నమెంట్ హాస్పిటల్ కానివ్వండి రిఫర్ చేయాలని సూచించడం జరిగింది. అలాగే ఈ సీజన్ లో వచ్చే మలేరియా డెంగు చికెన్ గున్యా వ్యాధులనుండి రక్షణ పొందాలని దోమతెరలు వాడాలని మరియు పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎప్పుడు వండిన పదార్థాలు వేడిగా ఉన్నప్పుడు తీసుకోవాలని తినేముందు దోమలు ఈగలు వాలకుండా చూసుకోవాలని అలాగే చేతులు పరిశుభ్రపరుచుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త భవిత, ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## గంధంపల్లి లో ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు



బయ్యారం**(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధం పల్లి సెంటర్లు లో బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినం వేడుకలు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాత గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మండలం లో ముఖ్య నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజవంతం చేశారు. తాత గణేష్ నాయకులకు కేక్ తినిపించి కేటీఆర్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో రావూరి శరత్, దాసరి రాము, రాయల రాజేష్, ఈర్ప మమత రాజేష్,ఇర్పా రామారావు, చిలబత్తిని పుల్లయ్య, పందుల తరుణ్,కష్టాల నవీన్, బొడ్డు నర్సయ్య, పందుల శ్రీను, వీరబాబు, పుల్లూరి విరయ్యా, జిల్లాపల్లి క్రాంతి, పందిబోటీ వెంకన్న, పెనుకొండ మహేష్, కీర్తి ఉదయ్, నరేందర్, పోతుగంటి గణేష్, నీలారపు సంపత్, రేఖ యాకయ్య, కంబాల లెనిన్, దావ శ్రీకాంత్, తోట గోపి,ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...




# సబ్ కా సాత్... సబ్ కా వికాస్ పూరా జూటా

### ఎనిమిది మీకు గుండు సున్నా మకా...?
### కేంద్ర బడ్జెట్లో తెలంగాణాకు ఇంత అన్యాయమా...?
### శంతన్ రామరాజు,
### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,
### జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి




మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బడ్జెట్ పై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షులు కమ్మగాని కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శంతన్ రామరాజు మాట్లాడుతూ బీజేపీ పార్టీ 'సబ్ కా సాత్.. సబ్ కా వికాస్" పూరా జూటా అని ధ్వజమెత్తారు. దాదాపు అరకోటి కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అరకొర నిధులు కేటాయించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎనిమిది ఎంపీ సీట్లు మీకిస్తే గుండుసున్నా ప్రజల చేతిలో పెట్టడం ఎంత వరకు న్యాయం అని ప్రశ్నించారు. అత్తెసరు మార్కులతో పాసైన మోడీ తన కుర్చీని కాపాడుకునేందుకు తమ దోస్తులున్న రాష్ట్రాలకు ఎక్కువ నిధులిచ్చి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు మొండిచెయ్యి చూపడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా అభివర్ణించారు. పునర్విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన నిధులు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీలు లేక పొగా బయ్యారం ఉక్కు ఊసే లేక పోవడం విచారకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు బంగారుబాట వేస్తుంటే కేంద్రం నిధులు ఇవ్వకుండా ప్రజల్ని వంచిస్తోందని అన్నారు. అసలు బడ్జెట్లో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం ఏంటని.. అసలు తెలంగాణ భారత్ లో భాగం కదా అని సూటిగా ప్రశ్నించారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ రాములు నాయక్, గుంజె హన్మంతు, బోడ వెంకన్న, యాకుబ్, రమేష్, జగన్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ మహబూబాబాద్ జిల్లాలపై
# కేంద్ర బిజెపి సర్కార్ కక్ష వివక్ష ఆర్థిక బడ్జెట్ ను నిరసిస్తూ సీపీఐ ఆందోళన

### కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం
### ఎనిమిది మంది ఎంపీలను ఇస్తే
### గుండు సున్నా తెస్తారా
### సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి



మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక నెహ్రూ సెంటర్లో కేంద్ర బిజెపి సర్కార్ బడ్జెట్ ను నిరసిస్తూ ఆందోళన చేసి అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ ఆందోళనకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి మాట్లాడుతూ బడ్జెట్లో తెలంగాణకు ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రధానంగా మహబూబాబాద్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని బిజెపి సర్కార్ను నిలదీశారు. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లాలో బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు నిధులు కేటాయించలే అన్నారు. గిరిజన యూనివర్సిటీకి నిధులు ఏవి అన్నారు కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమకు నిధులు ఇవ్వరా, తెలంగాణ నుండి బిజెపి కేంద్ర ప్రభుత్వానికి ఎనిమిది మంది ఎంపీలను ఇస్తే అందులో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి గుండు సున్నా తెస్తారా అని నిప్పులు చెరిగారు 8 మంది ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని అన్నారు కేంద్ర మంత్రులుగా కిషన్ రెడ్డి బండి సంజయ్ మాటలే తప్ప చేతలు లేవని, పక్క రాష్ట్రాలకు నిధులు వరదల పోతుంటే తెలంగాణ ఎంపీలు మంత్రులు ఉండి దున్నపోతు మీద వర్షం పడ్డట్టే చోద్యం చూస్తున్నారని వాపోయారు. విభజన హామీలైన బయ్యారంలో ఉక్కు పరిశ్రమకు వెంటనే నిధులు కేటాయించేలా మోడీతో కొట్లాడి బిజెపి ఎంపీలు నిధులు తీసుకురాకపోతే తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పి రాజీనామా చేయాలని, బిజెపి ఎంపీలను తెలంగాణలో ప్రజలందరూ నిలదీయాలని అన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి. పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, వరిపల్లి వెంకన్న, వీరవెల్లి రవి వెలుగు శ్రావణ్, మాలోతు రవీందర్, ఆబోతు అశోక్, వంకాయలపాటి చిరంజీవి, చిదిరాల జ్ఞానేశ్వర్, మంద శంకర్, ఎర్రోజు పద్మ, తండా శ్రీనాథ్, గార రవిచంద్రబోస్, తోట రమేష్, నిదిగొండ సత్యం, నక్క నాగార్జున, మెతుకు కుమార్, గౌస్, బాలాజీ, వెంకన్న, చిలువేరు వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సన్మానం

### యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సునీల్.

కొండాపూర్ **(గౌతమ్ న్యూస్):** మండల పరిధిలోని తోగర్ పల్లి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటీవల బదిలీపై వెళ్తున్న



ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా



ఎంఈఓ భీమ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ సందగళ్ళ సునీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. పాఠశాల అభివృద్ధి,విద్యార్థుల భవిష్యత్ బాధ్యతగా విధులు, తమ జీవిత చక్రాన్ని ఏ విధంగా మలుచుకోవాలని సూచనలు సలహాలు ఇస్తూ, పాఠశాలను క్రమశిక్షణ నిర్వహించారని కొనియాడారు. ఉపాధ్యాయులతో జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. అనంతరం వారి సేవలు గుర్తించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథ్, ఉపాధ్యాయులు వాని, నరేందర్, గ్రామస్తులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకవి సామ్రాట్ గుర్రం జాషువా 76 వ వర్ధంతి వేడుకలు



### మాదిగ సంక్షేమ సంఘం,
### అంబేద్కర్ భవన్ రామవరం.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పట్టణంలోని మాదిగ సంక్షేమ సంఘం (అంబేద్కర్ భవన్) నందు ఘనంగా విశ్వకవి సామ్రాట్ గుర్రం జాషువా 76వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ 1971 సంవత్సరంలో జూలై 24న గుర్రం జాషువా మరణించడం జరిగిందని చిన్నతనం నుండే కుల వివక్షతను ఎదుర్కొని అనేక అవమానాలతో మంచి కవిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ప్రపంచ స్థాయికి ఎదగడం జరిగిందన్నారు. 1941 సంవత్సరంలో గబ్బిలం రచనతో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకొని, క్రీస్తు చరిత్ర , అనేక రచనలు రాశారన్నారు,ఆ రచనలు గుర్తించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1970 లో ఆంధ్ర యూనివర్సిటీ కళా ప్రపూర్ణ పురస్కారం ఇవ్వడం జరిగింది, అదేవిధంగా భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారంతో ఆయనను ఘనంగా సత్కరించిందన్నారు. ఈ కార్యక్రమానికి మొదట మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు తిప్పారావు ఎల్లయ్య, కొత్తూరు మదనయ్య గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వెంకన్న, జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బరిగెల భూపేష్ , జిల్లా నాయకులు జంగం కృష్ణ, కాంపెల్లి దుర్గయ్య ఇల్లందుల పోచయ్య,మద్దికుంట గణేష్, చెరిపల్లి కోటేశ్వరరావు, చాట్ల రామకృష్ణ, నమిల్ల మధు,సిహెచ్ రవి, తదితరులు పాల్గొన్నారు

## నందిగామ పట్టణంలో వాటర్ ట్యాంకు

### రోడ్డు దుస్థితి మరియు కాలవలు అధ్వానంగా మారింది

నందిగామ(గౌతమ్ న్యూస్): నందిగామ పట్టణం వాటర్ ట్యాంకు రహదారి బంగ్లా వెళ్లే రోడ్డు పరిస్థితి మరీ అధ్వానంగా ఉన్నది నిత్యం రహదారి బంగ్లాకు వచ్చే వివిఐపీలు మరియు వాటర్ ట్యాంకు వద్దకు వచ్చే వాహనదారులు మరియు అక్కడి ప్రజలు, పెద్దవాళ్లు మరియు పిల్లలు నడిచే పరిస్థితి లేకుండా గుంతలు పడి వర్షపు నీరు నిల్వ ఉండడం వలన అంతా బురదమయం ఐ ఇబ్బంది పడుతున్నారు. అంతేకాకుండా వాటర్ ట్యాంక్ వద్ద నుంచి ఆటో స్టాండ్ వరకు కాలువలు పూడిక తీయక దాదాపు 5 సంవత్సరాలు అయినది. ఎన్నిసార్లు చెప్పినా పైపైన మాత్రమే ఈ కాలువ పూడికలు తీయడం జరుగుచున్నది అలా తీయడం వల్ల రోడ్లమీదకి మురికి నీరు వచ్చి దోమలు తయారయ్యి జ్వరాలు వచ్చి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. నిత్యం రాకపోకలతో ఉండే ఈ రోడ్డు దుస్థితి దారుణంగా తయారయింది. రోజుకి ఒక్కళ్ళయినా సరే ఈ బురదలో పడాల్సిందే స్కూల్ బస్సులు, కాలేజీ బస్సులు, ఆటోలు, కార్లు, వాటర్ ట్యాంకులు నిత్యం ఉదయం లేచిన దగ్గర్నుంచి పండుకునే వరకు ఈ రోడ్డు లో ఏదో ఒక బండి తిరుగుతూనే ఉంటుంది.. అలాంటి ఈ రోడ్డు దుస్థితిని పట్టించుకోండి. అదేవిధంగా ఇక్కడ ఉన్నటువంటి కాలువలను పూడికలను లోతుగా చేయించండి మహాప్రభో గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వానకు గుంత ఎక్కువ అవ్వడం వల్ల స్కూల్ వెళ్లే పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు వైపు వెళ్లే పరిస్థితి లేకుండా పెద్ద గుంతలు ఏర్పడి బురదమయం అయ్యి పిల్లలు జారి పడుతున్నారు. నిరంతరం కురుస్తున్న వానకు గుంతల మయం అయినది. ఈ కాలువలో పూడిక తీయక దోమలతో ఇక్కడ నివసిస్తున్న ప్రాంత ప్రజలు జ్వరాలు వచ్చి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.దయచేసి దీన్ని సంబంధిత అధికారులు ఈ రోడ్డు మరమ్మత్తులు మరియు కాల్వపుడికలను పట్టించుకోవలసినదిగా వాహనదారులు, ప్రాంత ప్రజలు, విద్యార్థులు, తదితరులు కోరుకుంటున్నారు

## కంచికచర్ల అనధికారక ఆర్టీవో ఏజెంట్ల వ్యవస్థ

### పొట్ట కొక్కుల పుట్టకొస్తున్న ఆర్టీవో ఏజెంట్లు

నందిగామ (గౌతమ్ న్యూస్): ఏజెంట్ల హంగు పొంగు ముందు ప్రభుత్వ ఆర్టీవో ఉద్యోగస్తులు గడ్డిపూసతో సమానం వాహనాల క్రయ విక్రయ దారులకు ఆర్టీవో కు మధ్య అవినీతి వారదల ఏజెంట్ల వ్యవస్థ రోజుకి వేలల్లో ఆదాయం, తామే ఆర్టీవో అనే వ్యవహార శైలి ఇప్పటి ఏజెంట్లది ఈ వ్యవస్థను కట్టడి చేయలేమా కొంతమంది ఆర్టీవో ఉద్యోగులు ఏజెంట్లకి గులాం తాజాగా కంచికచర్ల ఆర్టీవో ఏజెంట్లు రోజురోజుకీ పెచ్చిరెల్లిపోతు వారి ఆగడాలకు అంతులేదనే వాదనలు వెల్లువెత్తుతున్నవి మండలంలో సుమారు 10 వేల లారీలు ఉండగా ప్రతిరోజు ఏజెంట్ ద్వారా వాహనాలకు సంబంధించిన క్రయ విక్రయ బ్రేక్ ఫిట్నెస్ కాగాతాల బదిలీలు వంటి పనులు ఏజెంట్లు ద్వారా సాధ్యం కానీ పనులు కూడ నగదు ద్వార చక్కబెడుతున్నారు ఈ నెపంతో ఏజెంట్లు భారీగా డబ్బులు వసూలు వాహన యజమానికు కంట తడి పెట్టిస్తునవి ఎన్నో సంవత్సరాలుగా ఎజెంట్ వ్యవస్థ అనావాయతీగా ఉన్నప్పటికీ రాను రాను ఏజెంట్లు మితిమీరి వ్యవహరిస్తున్నారని వాహనదారులు వాపోతున్నారు తక్షణమే ఏజెంట్ల వ్యవస్థను పూర్తిగా రద్దు చేసి నేరుగా ఆర్టీవో కార్యాలయానికి వాహనాల క్రయ విక్రయ దారులకు మధ్య మాత్రమే సంబంధాలు ఉండేటట్లుగా చర్యలు తీసుకోవాలని కంచికచర్ల ప్రజలు కోరుతున్నారు

### ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల పట్టణంలో రైతు బజార్ వద్ద మురుగునీరు నిల్వతో ఇబ్బందులు పడుతున్న వినియోగదారులు



నందిగామ (గౌతమ్ న్యూస్): ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల కంచికచర్ల పట్టణంలో రైతు బజార్ వద్ద రోజు కురుస్తున్న వర్షాలకు డ్రైనేజీ వ్యవస్థ లేక నీరు నిలబడి రైతు బజార్ లోకి వస్తున్న వినియోగదారులకు ఇబ్బందిగా ఉంటుందని వినియోగదారులు వాపోతున్నారు. రైతు బజార్ ముందు నీరు నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెందడంవలన సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని భయపడుతున్న వినియోగదారులు. కూరగాయల కొనుక్కునేందుకు రైతు బజార్లోకి వెళ్లే వినియోగదారులు నడుచుకుంటూ వెళ్ళుతుంటే దుర్గంధము తో ముక్కులు ముసుకోని వెళ్ళవలసిన వస్తుందని ఆవేదనను వ్యక్తం చేశారు.ఆ రోడ్డు లో డ్రైనేజీ వ్యవస్థ లేక పోవడంతో నీరు నిల్వ ఉండి వినియోగదారులు రైతులు నానా ఇబ్బందులూ పడుతున్నారు. రైతు బజార్ కు కూరగాయలు తీసుకు వచ్చిన రైతులు కూడా ఇబ్బందులు పడుతున్నారని రైతులు ఆవేదనను వ్యక్తం చేశారు.ఈ సమస్యపై అధికారులు స్పందించాలని రైతులు వినియోగదారులు కోరుతున్నారు.

## కంచికచర్ల మండల గొట్టుముక్కల గ్రామంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

నందిగామ (గౌతమ్ న్యూస్): కంచికచర్ల మండల పరిధిలో గొట్టుముక్కల గ్రామంలో గత ఆరు రోజులుగా పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు ముమ్మురంగా జరుగుతున్నాయి ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుపరచడం పై సర్పంచ్ తుల్లి మల్లి రాజ్ కుమార్,ఉప సర్పంచ్ గోగినేని అమర్నాథ్,పంచాయతీ కార్యదర్శి సిహెచ్. వనిత పర్యవేక్షణలో జెసిపి సహాయంతో ప్రతి వార్డులలో పారిశుద్ధ్య కార్మికుల తో వర్షపు నీరు ప్రవహించడానికి వీలుగా రహదారులకు ఇరువైపులా కాలవలు పూడిక తీయించి కాలవలో మురుగును పారిశుద్ధ్య కార్మికులతో తొలగించి పిచ్చి మొక్కలను తొలగించి నీరు ప్రవహించడానికి వీలుగా కాలవలు శుభ్రం జరిగింది. బాగా మురుగు ఉన్నచోట జెసిబి సహాయంతో మురుగును తీసివేసి, పిచ్చి మొక్కలను తొలగించి,ట్రాక్టర్ సహాయంతో టక్కులో వేసి బయటకు తరలించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, మరియు ఉప సర్పంచ్, కార్యదర్శి,పంచాయితీ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు మొదలగువారు ఉన్నారు.బి

## కంచికచర్ల పంచాయతీ పరిధిలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

### దోమల నివారణకు పాగింగ్ యంత్రంతో మందు పిచికారి





నందిగామ (గౌతమ్ న్యూస్): వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామంలో పారిశుద్ధ్యం లోపించకుండా పనిచేయడం జరుగుతుందని సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాస్ కార్యదర్శి బ్రహ్మం తెలియజేశారు. గ్రామంలో ఎప్పటికప్పుడు చెత్తను డంపింగ్ యార్డ్ తీసుకు పోవడం జరుగుతుందని, గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వర్షాభావం తో దోమలు వ్యాప్తి ఎక్కువగా ఉంటుంది గనుక పాగింగ్ తో దోమలు నివారణకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. మంగళవారం సాయంత్రం పట్టణంలో పాగింగ్ యంత్రంతో మందు పిచికారి చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో వర్షాభావం తో దోమలు వ్యాప్తి ఎక్కువగా ఉన్నందున ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా ఉండేందుకు



ముందస్తు చర్యలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోని దోమలు లేకుండా చూసుకోవాలి అని అన్నారు. దోమలు వల్ల డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున చుట్టూ ప్రక్కల పరిసరాలను శుభ్రపరుచుకొవలని మురుగునీరు లేకుండా చూసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాస్ కార్యదర్శి బ్రహ్మం పంచాయతీ సిబ్బంది మరియు పంచాయితీకార్మికులు మొదలగువారు ఉన్నారు.

## యన్టీఆర్ జిల్లా నందిగామ మండలం సోమవరం గ్రామం లో ఘనంగా గురువు పత్రీజీ ఆరాధనోత్సవం



నందిగామ (గౌతమ్ న్యూస్): యన్టీఆర్ జిల్లా నందిగామ మండలం సోమవరం గ్రామం లో బుధవారం రోజు పిరమిడ్ ధ్యాన గురువు పత్రీజీ ఆరాధనోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం లో సినీ రైటర్ గుర్రం జయరాం తో కలసి పాల్గున్న వైస్సార్సీపీ రాష్ట్ర నాయకులు ముక్కపాటి సాయి శివాజీ రావు, భక్తులు పాల్గొన్నారు



## సమరత సేవ ఫౌండేషన్ మహిళా సంఘం వారి ఆధ్వర్యం లో శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వార్లకు ఆషా డ సారే సమర్పణ



నందిగామ (గౌతమ్ న్యూస్): పెనుగంచిప్రోలు గ్రామంలో ని ఈరోజు న పెనుగంచిప్రోలు లో తిరుపతమ్మ గోపయ్య స్వామి సమేత అమ్మవారికి ఆషాడమాష సారే సమరత సేవ ఫౌండేషన్ మహిళా సంఘం వారి ఆధ్వర్యం లో శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వార్లకు ఆషా డ సారే సమర్పణ. ఈ కార్య క్రమం లో అయోధ్య పెనుగంచిప్రోలు మండల కన్వీనర్, కల్లూరి శ్రీవాణి, జిల్లా కన్వీనర్ మార్కొందేశ్వర రావు,మహిళా సహా కన్వి నర్ లక్ష్మి శ్రీ,,ధర్మ ప్రచారక్ జై శంకర్ ,హనుమంత్ రావు సహా కన్వీనర్,శ్రీనివాస్ ధర్మ ప్రచారక్,ధన మూర్తి నందిగామ సబ్ డివిజన్,గొ సంరక్ష ప్రముఖ్ వందేమాత రం అశోక్ 42 గ్రామాల మహిళలు 10 మండల ప్రముఖులు 800 మంది మహిళామ తల్లులు వరకు వచ్చారు.. వారికి దేవాలయ ఈఓ రమేష్ నాయుడు ఏ ఈఓ,మరియు ఆలయ అర్చకులు, ఆలయ ఇన్స్పెక్టర్ లు కృష్ణ,నర్సయ్య లు సిబ్బంది ఆంజనీయ శర్మ వేద ఆశీర్వచనం చేసి ఆలయ సిబ్బంది వచ్చిన వారికి అన్న ప్రసాదములు వితరణ చేశారు.. ఈఓ ఇలా సమరత సేవ వారి ధ్వారా ఇంత మంది మహిళలు అమ్మవారికి సారే ఇవ్వటం చాలా ఆనంద దాయకం అని తెలియ చేశారు

## ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగ లను సరిచేసి ప్రమాదాన్ని నివారించాలి

### మాదారపు కేశవులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు



నెక్కొండ (గౌతమ్ న్యూస్): మండల కేంద్రంలో నిలింగగిరిగ్రామం లో ఎస్సీ కాలనీ లోపర్యటించిన



కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాదారపు కేశవులు విద్యుత్తు తీగ లు ప్రమాదకరంగా ఉంది అని విద్యు త్ వైర్ కిందికి వేలాడుతుందని వర్షా కాలంలో అది ప్రమాద కరంగా మారే టువంటి అవకాశం ఉందని విద్యుత్ ఘాతం జరిగితే నష్టం అధికంగా ఉంటుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాదారపు కేశవులు తెలియజేయడం జరిగింది. అలాగే వర్షాకాలం అధికంగావిద్యుత్ ప్రమాదాలు జరిగేఅవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి విద్యుత్తు అధికారులు త్వరగా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారుం

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 321వ రోజు అన్నదాన కార్యక్రమం

వరంగల్ (గౌతమ్ న్యూస్): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో పరకాల పట్టణం ,



హనుమకొండ జిల్లాకు చెందిన తిరుమల చంద్రశేఖర్ – శోభన దంపతులకు కూతురు “ తిరుమల ధీయన పుట్టినరోజు “ సందర్భంగా తిరుమల చంద్రశేఖర్ – శోభన “ సహకారంతో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల ఆటోనగర్ , వరంగల్ లో ఉన్న చిన్నారులకు 321వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల చంద్రశేఖర్ – శోభన , ధీయన యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వీ , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి నుండి పార్టీని బలపర్చాలి



నర్సంపేట (గౌతమ్ న్యూస్): ప్రతి కార్యకర్త బూతు స్థాయి నుండి పార్టీని బలపరిచి రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి జిల్లా నాయకులు గోగుల రాణా ప్రతాపరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశం మండల పార్టీ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్య క్రమనికి ముఖ్యఅతిథిగా రానా ప్రతాపరెడ్డి పాల్గొని మాట్లాడుతూ...ప్రతి కార్యకర్తని కంటికి రెప్పగా కాపాడుకుంటూ ఏ కష్టం వచ్చిన ముందుంటున్నారు.నిన్న ప్రవేశ పెట్టిన యూనియన్ బడ్జెట్ లో వ్యవసాయం, నిరుద్యోగులు,మహిళల గ్రామీణ అభివృద్ధికి బడ్జెట్లో పెద్ద పీట వేయడం హర్షనీ యమన్నారు 2047 కల్లా వికసిత్ భారత్ అనే లక్ష్యానికి తగ్గట్టుగా కేంద్ర బడ్జెట్ రూపకల్పన చేశారన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదరికం, యువత, మహిళలు,



అన్నదాతలకు బడ్జెట్ లో ప్రాధాన్యత ఇచ్చారన్నారు.ముఖ్యంగా యువత కోసం ఐదు పథకాలతో పీఎం ప్యాకేజీ తీసుకువచ్చారని,ప్రవేశపెట్టిన బడ్జెట్లో యువతకు కేంద్ర ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిందన్నారు.విద్యా ఉపాధి కల్పన నైపుణ్య అభివృద్ధి పై దృష్టి సారించిందని,దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయలు ఇందుకోసం కేటాయించింది అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిలు తడుక వినయ్,బచ్చు వెంకన్న, మండల ఉపాధ్యక్షులు పెరుమాండ్ల కోటి, యువమోర్చ అధ్యక్షులు సుధాగాని ప్రమోద్, దళిత మోర్చా మండల అధ్యక్షులు కామెర పాపయ్య, నాయకులు బోళ్ల నారాయణ,రమేష్, బీమ్,విజయ్, మైబు, రాజిరెడ్డి,నాగరాజు,రవి,నరేష్,చిరంజీవి,యాదగిరి,శ్రీను,రాజేష్, రాజేందర్, అశోక్,దేవేందర్,శివ, రాజు, నవీన్,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పి.డి.ఎస్.యు.విద్యార్థి సంఘ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి



వరంగల్ (గౌతమ్ న్యూస్): రాష్ట్రంలో విద్య రంగ సమస్యలు పరిష్కరించాలని అడిగితే అక్రమంగా అరెస్టు చేస్తారా? ప్రజా పాలన అంటే ఇదేనా? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాము. తెలంగాణ రాష్ట్రం లో గత ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా విద్య రంగం పట్ల సరైన ప్రణాళిక లేకపోవటం వల్లనే ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని, యూనివర్సిటీలలో వి.సీ.లను నియమించలేదు. ఇప్పటివరకు పూర్తి స్థాయిలో పాఠశాలలకు పాఠ్యపుస్తకలు కూడా అందలేదు. ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యలకు నిలయాలుగా మారిపోయాయి. రాష్ట్రం లో విద్యారంగం అభివృద్ధి చెందాలంటే ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్య రంగానికి 30% నిధులు కేటాయించలని , గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్, హాస్టల్ విద్యార్థు ల మెస్, కాస్మోటిక్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలనీ, ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి చర్యలు తీసుకోవాలని అడిగితే పోలీసులతో అక్రమంగా అరెస్టు చేయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నాం . బుధవారం కాకతీయ యూనివర్సిటీ మరియు రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు చేసిన పి.డి.ఎస్.యు. విద్యార్థి సంఘ నాయకుల అక్రమ అరెస్టులను విద్యార్థులు ,మేధావులు, ప్రజలు, ప్రజాస్వామికవాదులు , వివిధ రాజకీయ పక్షాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని కోరుతున్నాం. పోలీసులు అరెస్టు చేసిన వారిలో కాకతీయ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్, పి.డి.ఎస్.యు. (సిపిఐ ఎం.ఎల్ (ప్రజాపంథా )మాస్ లైన్ పార్టీ అనుబంధం) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, కాకతీయ యూనివర్సిటీ పి.డి.ఎస్.యు. (సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ అనుబంధం) అధ్యక్షులు మర్రి మహేష్, కార్యదర్శి గణేష్, వినయ్ తదితరులు ఉన్నారు.

## ప్రస్తుత వాతారణ పరిస్థితులలో తగు జాగ్రత్తలు పాటించాలి

### వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి డి.ఉష



ఖానాపురం(గౌతమ్ న్యూస్): ఖానాపురం మండలంలోని అశోక్ నగర్, చిలుకమ్మ తండ గ్రామంలో పంటల తనిఖీ చేసి అనతరం పంట క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భనలో వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి డి.ఉష, పి. సారంగం, కన్సల్టెంట్ జాతీయ ఆహార భద్రతా మిషన్ ఉమ్మడివరంగల్ జిల్లా, నాగ రాణి వ్యవసాయ విస్తరణ అధికారి రైతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రైతులు ప్రస్తుత వాతారణ పరిస్థితులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను , వాతావరణ ఆదారిత సలహాలు సూచనలు వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి డి.ఉష వివరించారు.

### భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో పొలం నుండి మురుగునీటిని తీసివేయాలి.

**వరి :**

నీరు ఆలస్యంగా వచ్చి దీర్ఘకాలిక వరి రకాల వరి నాటు వేసుకోవడం ఆలస్యమైన ప్రాంతాలలో, 50 రోజుల వయసు ఉన్న నారు ఆకు చివరలను తృంచివేసి కుదురుకు ఐదు నుండి ఆరు



మొక్కల చొప్పున నాటు వేసుకోవాలి. ఇప్పటివరకు నార్లపోయని రైతులు వర్షాలను సద్వినియోగం చేసుకొని పొలాలను దమ్ము చేసి వరి పంటను నేరుగా విత్తుకోవడం వలన సమయము మరియు పెట్టుబడి ఆదా చేసుకోవచ్చు. నీరు సమృద్ధిగా ఉన్న ప్రాంతాలలో స్వల్పకాలిక (120–125 రోజుల ) వరి రకాల నారు మళ్ళు కోసుకోవడానికి ఇవి అనువైన సమయం. 25 మరియు 21 రోజుల వయసు ఉన్న మధ్య కాలిక స్వల్పకాలిక వరి రకాలను నారు పెట్టుకోవాలి. వరి నాట్లు వేసుకుని వారం రోజుల ముందు ఎకరాకు సరిపోయే నారు మడికి 800 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను ఇసుకలో కలిపి చలినట్లయితే పొలంలో పంటను 15 నుండి 20 రోజుల వరకు కొన్ని రకాల పురుగుల నుండి కాపాడుకోవచ్చు. నాటు పెట్టిన తర్వాత ప్రతి రెండు (2) మీటర్లకు కాలిబాటలను తీయడం వలన గాలి వెలుతురు ప్రసరించడంతోపాటు సుడిదోమ ఉధృతిని నివారించవచ్చు. అదేవిధంగా రైతులు ఎరువులు మరియు పురుగుమందులు పంటకు అందించడానికి సులువుగా ఉంటుంది. ముందస్తు చర్య నివారణ భాగంగా ఎకరానికి 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను నాటిన 10 నుండి 15 రోజుల మధ్య వేసుకోవడం వలన కాండం తొలిచే పురుగు మరియు ఉల్లి కోడును నివారించుకోవచ్చును. వరి సాగు చేసే రైతులు వరిగట్లను శుభ్రంగా ఉంచుకోవాలి లేనట్లయితే గట్ల మీద ఉండే కలుపు మొక్కల పైన మనం తొలిచేపురుగు మరియు అగ్గి తెగులు నివసించి వరి పంటను ఆశించును.

**ప్రత్తి :**

ప్రస్తుతం కురిసిన వర్షాలను ఉపయోగించుకొని వర్షాధార ప్రతి పంటలు మొదటి దఫా మరియు రెండవ దఫా పై పాటు నత్రజని మరియు పొటాషియం ఇచ్చే ఎరువులను 20 మరియు 40 రోజులలో అందించాలి. ప్రస్తుతం కురిసిన అధిక వర్షాల వలన ప్రతిలో వడలు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు వడలు తెగులు సోకిన మొక్కల మొదళ్లు తడిచేలా మూడు గ్రాముల 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ మందును లీటర్ నీటి కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు మొక్కల మొదళ్ల చుట్టూ పోయాలి. అలాగే పంట త్వరగా కోలుకోవడానికి నీటిలో కరిగే ఎరువులు అయినా మల్టీ కే (13:0:45)లేదా 10 గ్రా. యూరియా లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పోషకాలను పంటపై పిచికారి చేయాలి.

**మొక్కజొన్న:**

అధిక వర్షాల వలన మొక్కజొన్న పసుపు రంగుకు మారుతుంది కావున నీటిని మురుగు కాలువల ద్వారా బయటికి తీసివేయాలి. మొక్కజొన్న పంటను జూలై 31వ తేదీ వరకు స్వల్పకాలిక రకాలను దిగుబడిలో ఎటువంటి తరుగుదల లేకుండా విత్తు కొనుటకు అనుకూల సమయం. మొక్కజొన్న శాకీయ దశలో ఎక్కువగా నీటిని మరియు ప్రత్యుత్పత్తి దశలో నీటి ఎద్దడిని తట్టుకోలేదు కాబట్టి పంటను బోధలు మరియు కాలువల పద్ధతిలో సాగు చేసుకోవలెను.ముందుగా వేసుకున్న వర్షాధార మొక్కజొన్న పంటలో ఆఖరి అంత కృషి తర్వాత గొడ్డు చాలు వేసుకున్నట్లయితే తేమ సంరక్షింపబడి పంటకు ఎక్కువ కాలం తేమ లభిస్తుంది. రెండవ దఫా 1/3 వంతు పై పాటు నత్రజనిని మోకాలు ఎత్తు దశలో తేమ ఉన్నప్పుడు అందించాలి. మొక్కజొన్న పంటలో అక్కడక్కడ కత్తెర పురుగు గమనించడమైనది. దీని నివారణకు 0.4 మి. లీ. క్లోరంట్రానీలిప్రోల్ లేదా0.5 మి. లీ. స్పైనటోరం మందును లీటరు నీటి కలిపి ఆకుల సుడుల లోపల తడిచేలా పిచికారి చేయాలి. మోకాలు ఎత్తుదశలో ఉన్న పైరులో ఒక కిలో సున్నం మరియు 9



కిలోల ఇసుకను కలిపి చూడల లో వేసి కత్తెర పురుగును నివారించుకోవాలి. విషపు ఎరను తయారు చేసుకొని సుడిలో వేసుకోవాలి. అంటే ఎకరానికి 10 కిలోల తౌడు, 2 కిలోల బెల్లం తీసుకొని, బెల్లమును 2–3 లీటర్ల నీటిలో కరిగించి, తరువాత తౌడులో కలిపి మిశ్రమాన్ని 24 గంటలు పులియనిచ్చి వేసే అరగంట ముందు ఈ మిశ్రమానికి 100 గ్రాముల థయోడికార్బ్ (లార్విన్) కలిపి మొక్క సుడిలో వేస్తే సమర్థవంతముగా కత్తెర పురుగును అరికట్టవచ్చు. కత్తెర పురుగు అదుపు కోసం లింగాకర్షక బుట్టలను 8–10 చొప్పున ఎకరాకు వాడాలి. రైతులందరూ పైన తెలిపిన సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడి పొందగలరని కోరనైనది.

**కంది :**

ప్రస్తుతం కురిసిన అధిక వర్షాల వలన కంది పంటలో ఇనుప దాతులోపం ఆశించుటకు అనుకూలం. దీని నివారణకు పొలం నుండి మురుగునీటిని తీసివేసి 2–5 గ్రా. ల అన్న బేది తో పాటు1 గ్రా. నిమ్మ ఉప్పు మిశ్రమాన్ని లీటర్ నీటిలో కలిపి ఐదు రోజుల వ్యవధిలో రెండు సార్లు వర్షం తగ్గిన తర్వాత పిచికారి చేయాలి.

గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక



## రాజధాని ప్రాంతంలో నిర్మాణాలు సర్కార్ కీలక నిర్ణయం..



అమరావతి రాజధాని ప్రాంతంలో నిర్మాణాలపై మరో కీలక నిర్ణయం తీసుకుంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. రాజధాని ప్రాంతంలో నిలిచిపోయిన నిర్మాణాల స్థితిగతులపై సాంకేతిక నిపుణులతో కమిటీని నియమించింది.. వివిధ శాఖలకు చెందిన ఇంజనీర్లతో సాంకేతిక కమిటీ ఏర్పాటు చేసింది.. ప్రజారోగ్యశాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఛైర్మన్ గా సాంకేతిక కమిటీని నియమించింది.. కమిటీలో సభ్యులుగా రహదారులు భవనాలు, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, ఏపీ సీపీడీసీఎల్, ఏపీ సీఆర్డీఏ, ఏడీసీ సంస్థలకు చెందిన చీఫ్ ఇంజనీర్లు ఉన్నారు.. ఇక, విజిలెన్స్ ఎన్ ఫోర్సుమెంట్ డైరెక్టరేట్ నుంచి ప్రతినిధిని కూడా కమిటీలో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.. రాజధాని ప్రాంతంలో చేపట్టి వేర్వేరు నిర్మాణాలను పరిశీలించాలని సాంకేతిక కమిటీకి ఆదేశాలు జారీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం.. నిలిచిపోయిన నిర్మాణ పనులు ఎక్కడి నుంచి ప్రారంభించాలన్న అంశంపై సూచనలు చేయాలని సాంకేతిక కమిటీకి ఆదేశాలు ఇచ్చింది.. దీంతో.. రాజధాని ప్రాంతంలో నిర్మాణాలపై పూర్తిస్థాయిలో పరిశీలించి. వివిధ నిర్మాణాల పటిష్టత.. స్థితిగతులను తెలుసుకుని.. ప్రభుత్వానికి సిఫార్సులు చేయనుంది సాంకేతిక కమిటీ.. రాజధాని అమరావతిలో రహదారుల విధ్వంసం, పైపులైన్లు తదితర అంశాలను కూడా సాంకేతిక కమిటీ పరిశీలించనుంది. కాగా, గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో అమరావతిలో నిర్మాణాలు జరిగాయి.. అయితే, వైఎస్ జగన్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. ఆ నిర్మాణాలు ఎక్కడికక్కడే నిలిపివేశారు.. మరోవైపు.. మూడు రాజధానులపై నిర్ణయం తీసుకుంది వైఎస్ జగన్ సర్కార్.. ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో కూటమి తిరుగులేని విజయాన్ని అందుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత.. మళ్లీ అమరావతి రాజధానిలో నిర్మాణలపై ఫోకస్ పెట్టింది.. ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటించి.. ఆయా కట్టడాలను సీఎం చంద్రబాబు పరిశీలించిన విషయం విదితమే. మరోవైపు.. తాజాగా కేంద్ర బడ్జెట్‌లో ఏపీ రాజధాని కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించడంతో.. రాజధాని ప్రాంతంలో నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేయాలన్న పట్టుదలతో ముందుకు సాగుతోంది ఏపీ సర్కార్.

## తెలంగాణ, భారత్‌లో భాగం కాదా...



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు రెండో రోజు వాగ్వాదాల నడుమ నడిచింది. కేంద్రాని ప్రశ్నించేందుకు ఎందుకు కలిసి రారు అని బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ టార్గెట్ చేయగా.. కేసీఆర్‌పై కోపంతో రాష్ట్రానికి అన్యాయం చేయవద్దంటూ బీఆర్ఎస్ శ్రేణులు వాదనలు చేశారు. అయితే.. చివరగా.. కేంద్రం బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్రం అన్యాయం జరిగిందనే అభిప్రాయానికి ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. అయితే.. ఈ నేపథ్యంలోనే.. అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ అంటే మొదటి నుంచి ప్రధాని మోడీకి చిన్నచూపు అని ఆయన విమర్శించారు. తెలంగాణ ఏర్పాటును మోడీ ఎన్నోసార్లు అవమానించారని ఆయన మండిపడ్డారు. కేంద్రమంత్రులు హైదరాబాద్‌కు ఏం తెచ్చారు. వంద సీట్లలో డిపాజిట్ రాని బీజేపీ నేతలు కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. బడ్జెట్‌లో జరిగిన అన్యాయంపై బీజేపీ నేతలు మాట్లాడరా. అని, సుష్మా స్వరాజ్‌ను చిన్మమ్మ అని పిలుచుకుంటున్నామని, తెలంగాణ, భారత్‌లో భాగం కాదా. అని మంత్రి పొన్నం అన్నారు. కేంద్రంలో కుర్చీ కాపాడుకోడానికే ఏపీ, బీహార్‌కు నిధులు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్లలో ఆత్మహత్యలు జరుగుతుంటే కేంద్రమంత్రి బండి సంజయ్ ఏం చేస్తున్నారు. అని మంత్రి పొన్నం ప్రశ్నించారు.

## డీకేతో దర్శన్ సతీమణి భేటీ.. కారణమదేనా..



బెంగళూరు: తన అభిమాని హత్య కేసులో ప్రముఖ కన్నడ నటుడు దర్శన్ ప్రస్తుతం జైలు శిక్ష అనుభవిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దర్శన్ సతీమణి విజయలక్ష్మి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో భేటీ అయ్యారు. వీరి సమావేశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. తన కుమారుడి స్కూల్ అడ్మిషన్ గురించి సంప్రదించినట్లు డీకే మీడియాకు వెల్లడించారు. "దర్శన్ భార్య విజయలక్ష్మి తన కుమారుడి భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నారు. గతంలో అతడు మా పాఠశాలలో చదివాడు. ఆ తర్వాత మరో స్కూల్ మారాడు. మళ్లీ మా స్కూల్‌లో కుమారుడికి అడ్మిషన్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో సహాయం చేస్తానని చెప్పా. అడ్మిషన్ పొందడానికి ముందు కొన్ని పరీక్షలు నిర్వహిస్తారు కాబట్టి.. దీని గురించి ప్రిన్సిపల్‌తో మాట్లాతానని చెప్పా" అని డీకే శివకుమార్ తెలిపారు. దర్శన్ విషయంలో ఆమెకు సహాయం చేస్తారా? అని మీడియా అడిగిన ప్రశ్నపై డీకే స్పందించారు. పోలీసులు విచారణలో ఉన్న కేసులో జోక్యం చేసుకోలేనని.. కేవలం వారి కుమారుడి భవిష్యత్తు విషయంలో మాత్రమే సహాయం చేయగలను అని స్పష్టం చేశారు. కాగా.. తన అభిమాన నటుడు దర్శన్ వ్యక్తిగత జీవితంలో పవిత్రా గౌడ చిచ్చు పెడుతోందంటూ ఆయన అభిమాని రేణుకాస్వామి సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టు పెట్టాడు. ఈ క్రమంలోనే అతడు హత్యకు గురి కావడం సంచలనం రేపింది. ఈ వ్యవహారంలో దర్శన్, పవిత్రాతో సహ మరో 15 మంది జైల్లో ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే డీకేతో విజయలక్ష్మి భేటీ తీవ్ర చర్చకు దారి తీసింది.

## కేసీఆర్‌ను రమ్మనండి.. దీక్షకు నేను సిద్ధం



హైదరాబాద్: రాష్ట్రానికి నిధుల కోసం దిల్లీలో దీక్ష చేయాలని భారాస ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్ రావు చేసిన డిమాండ్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద దీక్ష చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. అయితే, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ వస్తే.. ప్రభుత్వాధినేతగా తాను వస్తానని రేవంత్ చెప్పారు. రాష్ట్రానికి నిధుల కోసమైనా కేసీఆర్ ముందుకురావాలన్నారు. మీరే తారీఖు డిసైడ్ చేయండి దీక్షకు మేం సిద్ధం. తెలంగాణకు నిధులు తెచ్చుడో..సచ్చుడో తేల్చుకుందామని సవాల్ విసిరారు. "చావు నోట్లో తల పెట్టి తెలంగాణ తెచ్చామని మేమెప్పుడూ పదే పదే చెప్పలేదు. రూ.100 పెట్టి పెట్రోల్ కొన్నారు కానీ, అగ్గిపెట్టి కొనలేదు. అగ్గిపెట్టి మర్చిపోయినట్టు నటించి అమాయక విద్యార్థులను బలిగొనలేదు" అని రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయంపై శాసనసభలో చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. పరస్పర విమర్శలతో సభ వేడెక్కింది.

# మలుపు తిప్పిన నిష్క్రమణ



అందరూ అనుమానిస్తున్నట్టే జరిగింది. చెప్పాలంటే అనివార్యమైనదే అయింది. మరో నాలుగు నెలల్లో అమెరికా అధ్యక్ష పదవికి ఎన్నికలు ఉన్నాయనగా రెండోసారి ఆ పదవికి ఎన్నికయ్యేందుకు చేస్తున్న ప్రచారం నుంచి డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి, ప్రస్తుత దేశాధ్యక్షుడు జో బైడెన్ పక్కకు తప్పుకున్నారు. వైట్‌హౌస్ పీఠానికి రేసు నుంచి వైదొలగుతున్నట్టు ఆదివారం ఆయన ఆకస్మికంగా చేసిన ప్రకటన ఒక విధంగా సంచలనమే. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఒక పార్టీ అభ్యర్థి ఇలా అర్ధంతరంగా బరిలో నుంచి వైదొలగిన ఘటన మునుపెన్నడూ జరగనిదే. అలాగని కొద్ది వారాలుగా అమెరికాలో జరుగుతున్న పరిణామాల రీత్యా బైడెన్ ప్రకటన మరీ అనూహ్యమేమీ కాదు. ఎన్నికల్లో పోటీ పడకున్నా, పదవీకాలం పూర్తయ్యే వరకు దేశాధ్యక్షుడిగా బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తానని ప్రకటించిన ఆయన తన స్థానంలో పార్టీ అభ్యర్థిగా కమలా హ్యారిస్ పేరు ప్రస్తావించడం, ఆమె అభ్యర్థిత్వాన్ని తోటి డెమోక్రాట్లు బలపరుస్తుండడంతో అమెరికా ఎన్నికల కథ ఇప్పుడు కొత్త మలుపు తిరిగింది. ఇటీవలే ప్రత్యర్థి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్న ఘటనతో అన్నీ ప్రతికూలంగా కనిపిస్తున్న వేళ డెమోక్రాటిక్ పార్టీకి ఇది కొత్త ఊపిరి పోస్తోంది. మళ్ళీ ఆశలు చిగురింపజేస్తోంది. ఇరవై తొమ్మిదేళ్ళ వయసులో జో బైడెన్ జాతీయస్థాయి రాజకీయ జీవితం ప్రారంభించారు. రిపబ్లికన్ సెనెటర్‌ను ఓడించడం ద్వారా 1972లో ఆయన కెరీర్ మొదలైంది. సరిగ్గా 52 ఏళ్ళ తర్వాత అమెరికా చరిత్రలో అత్యంత పెద్ద వయసు అధ్యక్షుడైన ఆయన యుద్ధం చేయకుండానే అస్త్రసన్యాసం చేయాల్సి వచ్చింది. నెలన్నర క్రితం కూడా బరిలో నుంచి తప్పుకొనేది లేదని బల్లగుద్ది చెప్పిన బైడెన్ ఇప్పుడిలాంటి నిర్ణయం తీసుకున్నారంటే... ఒక రకంగా అది ఆయన స్వయంకృతం. మరోరకంగా క్షేత్రస్థాయి పరిస్థితుల పట్ల పెరిగిన అవగాహన అని చెప్పక తప్పదు. ఆయనలో ఈ ప్రాప్తకాలజ్ఞతకు చాలా కారణాలే దోహదపడ్డాయి. ట్రంప్‌తో తొలి చర్చలోనే తడబడడం దగ్గర నుంచి నడకలో, నడతలో, మాటలో మార్పు తెచ్చిన వయోభారం, అభ్యర్థిని మార్చాలంటూ సొంత పార్టీ వారి నుంచే కొంతకాలంగా పెరుగుతున్న ఒత్తిడి వరకు ఇలా అనేకం అందులో ఉన్నాయి. అలాగే, ఆరునూరైనా సరే ముందనుకున్నదే చేసి తీరాలన్న మంకుపట్టు కన్నా రాజకీయాల్లో పట్టువిడుపులు ముఖ్యమనీ, కళ్ళెదుటి వాస్తవాలను బట్టి విజయం కోసం ఆట తీరు మార్చడం కీలకమనీ డెమోక్రాటిక్ పార్టీ అర్థం చేసుకుంది. అందుకే, బైడెన్ పోటీ ఉపసంహరణ నిర్ణయం తీసుకుంది. దీన్ని స్వాగతించాల్సిందే తప్ప తప్పుబట్టడానికి లేదు. ప్రపంచంలోని అత్యంత శక్తిమంతమైన పదవికి డెమోక్రాటిక్ అభ్యర్థిగా బరిలో దిగేందుకు 59 ఏళ్ళ కమలా హ్యారిస్ ఇప్పుడు ముందు వరుసలో ఉన్నారు. భారతీయ మూలాలున్న ఈ లాయర్ మొదట అటార్నీ జనరల్‌గా ఎదిగి, ఆ పైన సెనెటరయ్యారు. నిజానికి, అమెరికా ఉపాధ్యక్ష పదవిని చేపట్టిన తొలి మహిళ, తొలి నల్లజాతి అమెరికన్, తొలి దక్షిణాసియా అమెరికన్ ఆమే! ఉపాధ్యక్షురాలిగా ఆమె అద్భుతాలు చేయకపోయినా, చిందరవందరైన డెమోక్రాటిక్ పార్టీని మళ్ళీ చక్కదిద్ది గాడిన పెట్టగలరని ఆశ. ఇప్పుడు ఆమె ముందున్న అసలు సవాలదే. ఆమెను అభ్యర్థిగా ప్రకటించడానికి డెమోక్రాట్లు జాగు చేయకపోవచ్చు. అదే జరిగాక... ఎంతైనా స్త్రీ అనీ, ఆమె జాతి ఫలానా అనీ ప్రత్యర్థి ట్రంప్ బృందం ప్రచార దాడులు ప్రారంభించడం ఖాయం. అయితే, గతంలో ఇలానే బరాక్ ఒబామాపై ప్రచారాలు సాగినా, అవేవీ ఓటర్లు పట్టించుకోలేదు. అధ్యక్షుడిగా ఆయన రెండు సార్లు గెలిచారన్నది గమనార్హం. ధాటిగా మాట్లాడుతూ, ప్రచారం చేసే సత్తా ఉన్న కమల ఎన్నికల్లో అద్భుతం చేసినా ఆశ్చర్యం లేదు. ఒకవేళ ట్రంప్‌కు అడ్డుకట్ట వేయలేకున్నా, కనీసం ఆయన తలతిక్క నిర్ణయాలు తీసుకొనే వీలు లేని రీతిలో అమెరికన్ కాంగ్రెస్ ఎన్నికయ్యేలా చేయగలరని విశ్లేషణ. పునర్వైభవం కోసం డెమోక్రాట్లు అంతా ఏకమవుతున్న వేళ సొంత నియోజకవర్గమంటూ లేని కమల ముందుగా భాగస్వాముల్ని, సమర్థకుల్ని, సహాయకుల్ని, అనుభవజ్ఞులూ - ప్రతిభావంతులైన బృందాన్నీ సమకూర్చుకోవాలి. కీలక రాష్ట్రాల్లో వారే ఆమెకు అండ. నిజానికి, పరిస్థితులు చూస్తుంటే ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు అమెరికా ఎన్నికల ప్రజాస్వామ్యాన్ని నాయకత్వ కొరత పీడిస్తున్నట్టుంది. ఇటు డెమోక్రాట్లు, అటు రిపబ్లికన్లు - ఇరు పక్షాల్లోనూ ప్రజాదరణతో పాటు నేర్పు, ఓర్పున్న సమర్థులైన నాయకులెవరూ కనిపించడం లేదు. ఎవరూ రెండుసార్లకు మించి దేశాధ్యక్ష పదవిని చేపట్టరాదన్న అమెరికా రాజ్యాంగం ఒబామా లాంటి వారి పునఃప్రతిష్ఠకు అడ్డంకిగా మారింది. అది లోటే అయినా, ఆ నిబంధనలోని విస్తృత ప్రజాస్వామ్యస్ఫూర్తి, దూరాలోచన అర్థం చేసుకోదగినవే. అనుభవం లేనంత మాత్రాన అధ్యక్షబాధ్యతల్లో విఫలమవుతారనీ లేదు. మునుపటి అధ్యక్షులు చాలామంది అందుకు ఉదాహరణ. నేర్చుకోవడానికి సిద్ధంగా ఉంటే, ఏ కొత్త బాధ్యతా కష్టం కాదు. పైగా, ట్రంప్‌కు మళ్ళీ పట్టం కట్టడానికి సుతరామూ ఇష్టం లేని అమెరికన్లకు ఇప్పుడు కమల మినహా ప్రత్యామ్నాయం లేదు. అదీ ఆమెకు కలిసిరావచ్చు. అయితే, హత్యాయత్నం తర్వాత పిడికిలి పైకెత్తి, పోరాటానికి నినదించి హీరో స్థాయికి పెరిగిన ట్రంప్ ప్రాచుర్యాన్ని తక్కువగా అంచనా వేయలేం. యువ ఓటర్లను ఆకర్షించడం కోసం ఉపాధ్యక్ష పదవికి 39 ఏళ్ళ జె.డి. వాన్స్‌ను ఎంపిక చేసుకొని ట్రంప్ మంచి ఎత్తుగడే వేశారు. మొత్తానికి, రోజులు గడుస్తున్నకొద్దీ అమెరికా ఎన్నికలు మరింత ఆసక్తికరంగా మారడం ఖాయమనిపిస్తోంది. ఎందుకంటే, అయిపోయిందనుకున్న ఆట అసలు ఇప్పుడే మొదలైంది!

# రైతులకు 'అమృతం' ఇవ్వడం మరిచిన కేంద్రం



రైతుల ఆదాయం రెట్టింపు చేసే లక్ష్యం గురించి కేంద్ర 'అమృత్ కాల్' బడ్జెట్‌లో ఎటువంటి ప్రస్తావనా లేదు. వాతావరణ ప్రతికూల ప్రభావాల సవాళ్ల నేపథ్యంలో వ్యవసాయ రంగానికి 'ఒక కొత్త దారి' అవసరమని తెలిసినప్పటికీ, ఆ దిశగా అడుగులు పడలేదు. ప్రకృతి వ్యవసాయం వైపు కోటి మంది రైతులను మళ్ళిస్తామని ఆర్థిక మంత్రి చెప్పినా దానికి జరిపిన కేటాయింపులు ఏ మూలకూ రావు. వ్యవసాయ అభివృద్ధి బాగా ఉన్నది, ఆహార ఉత్పత్తి పెరుగుతున్నది అని కేంద్రప్రభుత్వం ప్రకటన చేసింది. కానీ రైతుల ఆదాయం గురించీ, దానిని రెట్టింపు చేసే లక్ష్యం గురించీ, ఈ మధ్య కాలంలో రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక నష్టాల గురించీ అటు ఆర్థిక సర్వేలోగానీ, ఇటు కేంద్ర బడ్జెట్లోగానీ ఎటువంటి ప్రస్తావనా చేయకపోగా, వారి సమస్య పరిష్కారానికి తగిన స్పందన కనబరచలేదు. భారత వ్యవసాయం మంచి పనితీరును కనబరిచిందనీ, అయితే భూతాపం పెరుగుతున్న నేపథ్యంలో ప్రకృతిలో సంభవిస్తున్న వాతావరణ ప్రతికూల ప్రభావాలు, పెరుగుతున్న పంట ఖర్చులు వంటి కొన్ని సవాళ్ల నేపథ్యంలో ఈ రంగానికి 'ఒక కొత్త దారి' అవసరమని జనవరి 31న పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2022-23 ఆర్థిక సర్వే తెలిపింది. 2023-24 ఆర్థిక సర్వే కూడా ఇంచుమించు ఇదే మాట చెప్పింది. అయినా 2024-25 సంవత్సరం బడ్జెట్లో కేటాయింపులు పాత బాటనే పట్టినాయి. ఎన్నికల నుంచి అధికార భారతీయ జనతా పార్టీ పాఠాలు నేర్చుకోలేదు. ప్రైవేటీకరణ, దిగుమతులు, విదేశీ విధానాల విషయాల్లో పాతబాటనే సాగుతోంది. మారుతున్న వాతావరణం వ్యవసాయంపై ప్రతికూల ప్రభావం చూపుతోందని చెప్పిన నివేదిక, ఆహార ఉత్పత్తి పెరిగింది అని చెబుతున్నది. ఈ వైరుధ్యం మీద ఉన్నశంక తీర్చే ప్రయత్నం ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం చేయలేదు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వరదలు, అకాల వర్షాలు ఒక వైపు నష్టపరుస్తుంటే పంటల దిగుబడి ఎట్లా పెరుగుతున్నది? ప్రధానంగా, రైతుల ఆర్థిక పరిస్థితి మీద అంచనా మాత్రం చేయలేదు. బడ్జెట్ కేటాయింపులలో గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి కొత్త ఆలోచన విధానం ఏదీ కనపడటం లేదు. కేంద్ర ఆర్థిక మంత్రి తన ప్రసంగంలో 9 ప్రాధాన్యాలను ప్రస్తావించారు. అందులో మొట్టమొదటిది, వ్యవసాయంలో దిగుబడి పెంచడం, వ్యవసాయాన్ని దృఢంగా సవాళ్ళను ఎదుర్కొనే విధంగా తయారు చేయటం. అయితే, ఎట్లా సాధిస్తారు? బడ్జెట్లో కేటాయింపులతో ఇది సాధ్యమయ్యే పని కాదు. ప్రకృతి వ్యవసాయానికి కోటి మంది రైతులను మారుస్తామని తన ప్రసంగంలో ఆర్థిక మంత్రి చెప్పినా వాస్తవానికి ఇది కొత్త పథకం కాదు. 2023-24లో దానికి ఇచ్చింది రూ.459 కోట్లు మాత్రమే. ఈసారి అది కూడా తగ్గించి రూ.365.64 కోట్లు ఇచ్చారు. 2023-24లో ప్రకృతి వ్యవసాయానికి సవరించిన బడ్జెట్ రూ.100 కోట్లు మాత్రమే. ప్రకృతి వ్యవసాయం కాకుండా పంటల దిగుబడిని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం దగ్గర ఉన్న ఉపాయం ఏది వ్యవసాయానికి ఒక కొత్త దారి అవసరమని పదే పదే ఆర్థిక సర్వేలు చెప్పినా, వ్యవసాయ బడ్జెట్లో ఆ దిశగా ఆలోచన చేయలేదు. వ్యవసాయానికి కేటాయింపులు తగ్గించారు. 2022-23లో రూ.1,24,000 కోట్లుగా ఉన్న వ్యవసాయ కేటాయింపులు 2023-24లో రూ.1,15,531.79 కోట్లకు తగ్గాయి. ఇది 7 శాతం తగ్గింపు. 2024-25లో వ్యవసాయ పరిశోధనలకు పెద్ద పీట వేస్తామని ఆర్థిక మంత్రి ప్రకటించినా పరిశోధనలకు ఇచ్చినవి మొత్తం రూ.9,941 కోట్లు మాత్రమే. ప్రకటించిన స్థాయిలో కేటాయింపులు లేవు. 2022-23లో ఇదే పద్దుకు ఇచ్చినవి రూ. 8,513.62 కోట్లు. 2023-24లో ఇచ్చినవి రూ.9,504 కోట్లు. పశుగణ అభివృద్ధికి, మత్స్య రంగానికి కలిపి రూ.7,137 కోట్లు ఈసారి ఇచ్చారు. అంతకుముందు సంవత్సరాలలో వరుసగా కేటాయించింది రూ.6576.62 కోట్లు, రూ.5,956.70 కోట్లు. నిధులు పెరిగినట్లు కనిపిస్తున్నప్పటికీ ఈ రంగాల అభివృద్ధిని నిలువరిస్తున్న మౌలిక అంశాల మీద దృష్టి పెట్టలేదు. వ్యవసాయ శాఖ ఆఫీసు ఖర్చులు 167 శాతం పెంచిన ప్రభుత్వం, ప్రధాన మంత్రి పంటల బీమా పథకానికి 13 శాతం కోత విధించింది. ఈసారి ఇచ్చింది కేవలం రూ.13,625 కోట్లు మాత్రమే. ప్రకృతి వైపరీత్యాలు పెరుగుతున్న నేపథ్యంలో, నకిలీ విత్తనాల బారినపడి, రైతులకు పంట నష్టం పెరుగుతుంటే ఆదుకునే ఒకే ఒక్క బీమా పథకాన్ని ఇంకా విస్తృతం చేయాల్సి ఉండగా తగ్గించడం శోచనీయం. కొత్త ఉపాధి కల్పన పథకం ప్రవేశపెట్టి రూ.10 వేల కోట్లు బడ్జెట్ కేటాయించింది కేంద్ర ప్రభుత్వం. నెలవారీ జీతం తీసుకునే యువతకు (సంవత్సరానికి రూ.లక్ష వరకు) కొంత భృతి చెల్లించే ఈ పథకం లక్ష్యం అంతుబట్టకుండా ఉన్నది. గ్రామీణ భారతంలో ఉన్న ఉపాధికి, దాని రక్షణకు కేటాయింపులు చేయడం లేదు. ఈ పథకం కేవలం పారిశ్రామిక ఉత్పత్తి రంగాలకు రాయితీగా ఇస్తునట్టు కనబడుతున్నది. శ్రామిక శక్తికి అవసరమైన వసతుల కల్పనకు, సంక్షేమానికి, ఉద్యోగ రక్షణకు కాకుండా ఫ్యాక్టరీలలో ఉపాధికి ఈ రాయితీ ఇవ్వడం అంటే ఆ యా కంపెనీలకు ఇవ్వడమే! పెరుగుతున్న ఉష్ణోగ్రతల వల్ల శ్రామికుల ఉత్పాదకత శక్తి పడిపోతున్నది. ఆహార ద్రవ్యోల్బణం వల్ల సరి అయిన పరిమాణంలో పౌష్టిక ఆహారం శ్రామిక కుటుంబాలకు అందడం లేదు. ఈ సమస్యలను కేంద్ర ప్రభుత్వం గుర్తించకపోవటం దురదృష్టకరం. పర్యావరణానికి దోహదపడే చేతివృత్తుల ఉపాధికి ఈ పథకం ఇచ్చివుంటే బాగుండేది. వివిధ మార్గాల ద్వారా 2024-25లో కేంద్రం ఆశిస్తున్న ఆదాయం రూ. 46,80,115 కోట్లు. పోయిన సంవత్సరం మీద రాబోయే సంవత్సరంలో పెరిగిన కేంద్ర ప్రభుత్వ ఆదాయం రూ.2,50,000 కోట్లు. కానీ పెరిగిన ఈ ఆదాయాన్ని గ్రామీణ ప్రాంతాల మీద పెట్టడం లేదు. కరోనా లాంటి కష్టకాలంలో ఉపాధి ఇచ్చి ఆదుకున్న వ్యవసాయానికి కాకుండా ఇతర రంగాలకు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం సంసిద్ధమైంది. కేంద్ర ప్రభుత్వం మీద అప్పుల భారం పెరుగుతున్నది. 2022-23 నాటికే ఇది రూ.1,54,78,987 కోట్లకు చేరింది. మౌలిక సదుపాయాల మీద పెట్టుబడులకు రూ. 11 లక్షల కోట్లు ప్రకటించింది ప్రభుత్వం. ఇది ఆశ్చర్యం కలిగించకమానదు. అభివృద్ధి అందరికీ కాకుండా కొందరికే పోతున్నది అని నివేదికలు చెబుతున్నప్పటికీ, అభివృద్ధి తీరులో మార్పులకు కేంద్ర ప్రభుత్వ సిద్ధంగా లేదు. వేల కోట్ల పెట్టుబడులతో నిర్మించే రోడ్లు, వంతెనలు వగైరా మౌలిక వసతులు నాసిరకం నిర్మాణం వల్ల, లేదా ప్రకృతి వైపరీత్యాల వల్ల కూలిపోతుంటే పరిస్థితిని సమీక్షించకుండా, సమస్య లోతులను గుర్తించకుండా పదే పదే ఈ రకమైన పెట్టుబడుల మీద ప్రజా ధనం వెచ్చించడం వృథా ప్రయాసే అవుతుంది.

# అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు

**బడ్జెట్ ప్రసంగంలో స్పష్టం చేసిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్**

**వివిధ ఏజెన్సీల ద్వారా నిధులు సమకూరుస్తాం**

**రానున్న రోజుల్లో మరిన్ని నిధులు అందజేస్తాం**

**ఉత్తరాంధ్ర, రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు**

**తూర్పుతీర రాష్ట్రాలైన ఏపీ, ఒడిశా, పశ్చిమబెంగాల్‌లకు 'పూర్వోదయ'**

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి ప్రస్తుత బడ్జెట్‌లో రూ.15 వేల కోట్లు ఆర్థిక సాయం చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఆ నిధులను బహుపాక్షిక అభివృద్ధి ఏజెన్సీల ద్వారా ఇస్తామని తెలిపారు. 'ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని హామీలను నెరవేర్చేందుకు మా ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేసింది. రాష్ట్రానికి రాజధాని అవసరాన్ని గుర్తిస్తూ వివిధ అభివృద్ధి సంస్థల ద్వారా ప్రత్యేక ఆర్థిక సాయాన్ని సమకూరుస్తాం. ప్రస్తుత ఆర్థిక ఏడాదిలో రూ.15 వేల కోట్లు, రానున్న రోజుల్లో అదనపు మొత్తాలను అందచేస్తాం' అని ఆమె తన బడ్జెట్ ప్రసంగంలో స్పష్టం చేశారు. మంగళవారం 2024-25 వార్షిక బడ్జెట్‌లో భాగంగా ఆమె తన ప్రసంగంలో ఏపీ పునర్విభజన చట్టం, అందులో పేర్కొన్న అంశాలను ప్రస్తావించారు. రాష్ట్ర ప్రజల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి కేంద్రం కట్టుబడి ఉందని, అందుకోసం ఆర్థిక సాయం చేస్తామని తెలిపారు. భారత ఆహార భద్రతకు పోలవరం ప్రాజెక్టు ఎంతో కీలకం అని చెప్పారు. రానున్న రోజుల్లో రాష్ట్ర అభివృద్ధికి అదనపు నిధులను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఏపీతో పాటు బీహార్‌కు కూడా రూ.11,500 కోట్ల నిధులు కేటాయించామన్నారు. వారణాసిలోని విశ్వనాథుని ఆలయం తరహాలో బీహార్‌లోని బుద్ధగయాలో ఒకటి ఏర్పాటు చేస్తామని తెలిపారు. బీహార్‌లో పారిశ్రామిక కారిడర్ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని అన్నారు.



### వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ

ఏపీ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. అందులో భాగంగా రాష్ట్రంలోని వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. విభజన చట్టం ప్రకారం.. పారిశ్రామిక రంగం అభివృద్ధికి ప్రత్యేక సహకారం అందిస్తాం అన్నారు. హైదరాబాద్-బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వనున్నట్లు తెలిపారు. విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేకంగా సాయం చేస్తామన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, రైల్వేలు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు ఇస్తామని చెప్పారు. తూర్పు తీర ప్రాంతాలైన ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, జార?ండ్, బీహార్ రాష్ట్రాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిర్ణయించుకున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. విద్య, మౌలిక వసతులు, ఆర్థిక అవకాశాలు కల్పించి వికసిత్ భారత్‌కు ఈ ప్రాంతాలు గ్రోత్ ఇంజన్ అయ్యేలా కృషి చేస్తామన్నారు. దీనికి పూర్వోదయ అనే ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వివరించారు.

### ఆ నిధులు ప్రపంచ బ్యాంకు నుంచి..


'బడ్జెట్ ప్రసంగంలో చెప్పినట్లుగా అమరావతి కోసం రూ.15 వేల కోట్లను వివిధ బ్యాంకుల ద్వారా అప్పుగా (రుణాలు) తీసుకుంటాం. ఏడీబీ లేక ఏఐబీ లేక ప్రపంచ బ్యాంకు నుంచి తీసుకుంటాం' అని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మరింత స్పష్టత ఇచ్చారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. తన ప్రసంగంలో చెప్పినట్లుగా భవిష్యత్‌లోనూ సాయాన్ని కొనసాగిస్తామని తెలిపారు. అయితే ఆ మొత్తం ఎంత అన్నది చెప్పలేమని, పునర్విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మాణానికి కేంద్రమే సాయం చేయాలన్నారు. దానికి కేంద్రం కట్టుబడి ఉంది అని చెప్పారు. దేశంలోని జాతీయ ప్రాజెక్టులను కేంద్రం నిర్మిస్తుండగా.. పోలవరం మాత్రం అక్కడి రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు తాము గతంలోనే ఒప్పుకున్నామని గుర్తు చేశారు. పోలవరం, రాజధాని నిర్మాణంపై మీడియా అడిగిన పలు ప్రశ్నలకు నిర్మలా సీతారామన్ తెలుగులో జవాబు ఇచ్చారు. కేబినెట్ ద్వారా ఎంత అప్రూవల్ అయ్యిందో దానిమేరకు ఇప్పటి వరకు నిధులను ఇస్తూనే ఉన్నామని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణ విషయంలో ఒప్పందానికి లోబడి నిధులు ఇస్తామని స్పష్టం చేశారు. అయితే ఇటీవల కొన్ని కొత్త సమస్యలు వచ్చాయని, ప్రస్తుతం వాటి జోలికి వెళ్లడం లేదన్నారు.

## బీఎస్ఎన్ఎల్ నష్టాలు తగ్గాయ్.. పార్లమెంట్‌లో కేంద్రం వెల్లడి




దిల్లీ: ప్రభుత్వరంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (%దీూచీూ%) నష్టాలు తగ్గినట్లు కేంద్రం పార్లమెంట్‌కు వెల్లడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎబిటా రూ.2164 కోట్లు కాగా.. నష్టాలు రూ.5371 కోట్లకు తగ్గినట్లు పేర్కొంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో సంస్థకు వచ్చిన నష్టం రూ.8161 కోట్లతో పోలిస్తే గణనీయంగా తగ్గింది. ఈ మేరకు కమ్యూనికేషన్స్ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఓ పార్లమెంట్ సభ్యుడు అడిగిన ప్రశ్నకు బుధవారం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. కేంద్రం తీసుకుంటున్న చర్యలు, ఇస్తున్న ప్యాకేజీల కారణంగా బీఎస్ఎన్ఎల్/ ఎంటీఎన్ఎల్ 2020-21 నుంచి ఆపరేటింగ్ ప్రాఫిట్స్ అందుకుంటున్నాయని మంత్రి చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తితో 4జీ సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి బీఎస్ఎన్ఎల్ లక్ష 4జీ సైట్లను ఆర్డర్ చేసిందని, వీటిని సులువుగా 5జీకి అప్‌గ్రేడ్ చేయొచ్చన్నారు. బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్‌ను పునరుద్ధరిచడానికి కేంద్రం అనేక చర్యలు చేపడుతోందని చెప్పారు. 2019లో రూ.69వేల కోట్లతో పునరుద్ధరణ ప్యాకేజీ కేంద్రం అందించిందని, 2022లో మరో రూ.1.64 లక్షల కోట్లు ప్యాకేజీ రూపంలో అందించిందని పేర్కొన్నారు. రూ.89 వేల కోట్ల విలువైన 4జీ/5జీ స్పెక్ట్రాన్ని 2023లో బీఎస్ఎన్ఎల్‌కు కేంద్రం కేటాయించిందని చెప్పారు. మరోవైపు టెలికాం ప్రాజెక్టులు, ప్రభుత్వ రంగ కంపెనీల కోసం రూ.1.28 లక్షల కోట్లను బడ్జెట్‌లో కేంద్రం కేటాయించింది. ఇందులో బీఎస్ఎన్ఎల్, ఎమ్‌టీఎన్ఎల్‌లకు రూ.లక్ష కోట్ల పైనే కేటాయించడం విశేషం. ముఖ్యంగా బీఎస్ఎన్ఎల్‌లో సాంకేతిక మెరుగుదల, పునర్నిర్మాణం కోసం రూ.82,916 కోట్లను కేటాయించారు.

## ఏపీలో మద్యం కుంభకోణం పై సీఐడీ విచారణకు ప్రభుత్వం ఆదేశం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇవాళ అసెంబ్లీలో మద్యం పాలసీ పై శ్వేత పత్రం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంలో సీఎం చంద్రబాబు ఓ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో మద్యం, అక్రమాలపై సీఐడీ విచారణకు ఆదేశిస్తున్నామని సభాముఖంగా ప్రకటించారు. లోతైన విచారణ తరువాత.. అవసరం అయితే ఈ అంశాన్ని ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కి సిఫారస్ చేస్తామని వెల్లడించారు చంద్రబాబు. గత ప్రభుత్వ హయాంలో తీవ్ర స్థాయిలో మద్యం అక్రమాలు చోటు చేసుకున్నాయని.. ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం వాటిల్లిందని శ్వేతపత్రం విడుదల సందర్భంగా సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. మద్యం విక్రయాలలో అక్రమ సంపాదన పై వైసీపీ నేతల జేబుల లోకి వెళ్లిందని ఆరోపించారు. వీటన్నింటినీ బయటికీ లాగేందుకు సీఐడీ విచారణకు ఆదేశిస్తున్నామని వివరించారు. తప్పు చేసిన వాళ్లను కఠినంగా శిక్షిస్తేనే మళ్లీ తప్పు జరుగకుండా ఉంటుందని వెల్లడించారు.

## పోరాడినప్పుడే విజయం.. ప్రచారసభలో కమలా హారిస్




వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థిగా భారత సంతతి అమెరికన్ కమలా హారిస్ దాదాపు ఖరారైనట్లే. పార్టీల మెజార్టీ నేతలు ఆమెకు మద్దతు ప్రకటించడంతో త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ పరిణామాల అనంతరం తొలిసారిగా ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆమె.. దేశ భవిషత్తు కోసం ఈ ఎన్నికల్లో పోరాడుతున్నామని తెలిపారు. విస్కాన్సిన్‌లోని మిల్వాకీలో కమలా హారిస్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. "బిలియనీర్లు, పెద్ద పెద్ద సంస్థల మద్దతుపై ట్రంప్ ఆధారపడుతున్నారు. ప్రచార సహకారం కోసం వారితో బేరసారాలు జరుపుతున్నారు. తన ప్రచారానికి విరాళాలు ఇచ్చిన వారికి చమురు కంపెనీలు ఇస్తామని హామీ ఇస్తున్నారు. కానీ, మా పార్టీ అలా కాదు. మేం ప్రజాశక్తితో ప్రచారం చేస్తున్నాం. అధ్యక్ష ఎన్నికల చరిత్రలోనే మాకు 24 గంటల్లోనే (హారిస్ అభ్యర్థి అవుతారన్న వార్తల తర్వాత) భారీ ఎత్తున విరాళాలు అందాయి. ప్రజల మద్దతుతోనే అది సాధ్యమైంది. ప్రజా ప్రయోజనాలే తొలి ప్రాధాన్యంగా మేం పాలన అందిస్తాం" అని కమలా హారిస్ తెలిపారు. "ఈ దేశాన్ని వెనక్కి తీసుకెళ్లాలని ట్రంప్ కోరుకుంటున్నారు. కానీ మేం అలా జరగనివ్వం. అమెరికన్ల భవిష్యత్తు తరాల కోసం, స్వేచ్ఛ కోసం మేం పోరాడుతాం. అమెరికన్లంతా తుపాకీ హింస భయాలు లేకుండా స్వేచ్ఛగా జీవించాలి. మాతృత్వపు స్వేచ్ఛను మేం గౌరవిస్తాం. తమ శరీరాలకు సంబంధించి నిర్ణయం తీసుకునే హక్కు మహిళలకు ఉంటుంది. వారేం చేయాలో చెప్పే హక్కు ప్రభుత్వాలకు ఉండదు. అబార్షన్లపై నిషేధం విధించాలన్న ట్రంప్ ఆలోచనలను మేం అడ్డుకుంటాం" అని హారిస్ అన్నారు. పోరాడినప్పుడే విజయం దక్కుతుంది అని పేర్కొన్నారు.

## బెంగాల్ అసెంబ్లీలో కీలక పరిణామం.. నీట్ రద్దు చేయాలని తీర్మానం




దేశ వ్యాప్తంగా 2024లో జరిగిన నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయని పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. పేపర్ లీక్ కారణంగా పరీక్ష రద్దు చేయాలంటూ దేశ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలయ్యాయి. అయితే దీనిపై మంగళవారం సుప్రీంకోర్టు విచారించి కీలక తీర్పు వెలువరించింది. పరీక్ష రద్దుకు ఆదేశాలు ఇవ్వలేమని పేర్కొంది. ప్రశ్నపత్రం లీకేజీ వాస్తవమైనా అది విస్తృత స్థాయిలో జరగలేదని.. పిటిషన్లను ధర్మాసనం తిరస్కరించింది. ఇక నీట్‌పై సుప్రీంకోర్టు తీర్పు తర్వాత పశ్చిమబెంగాల్ అసెంబ్లీ కీలక తీర్మానం చేసింది. నీట్ పరీక్షను రద్దు చేయాలని మమతా బెనర్జీ ప్రభుత్వం తీర్మానం చేసింది. గత వారమే.. నీట్‌ను రద్దు చేస్తూ కర్ణాటక కేబినెట్ తీర్మానం చేసింది. రాష్ట్రాలే సొంతంగా ఎగ్జామ్స్ నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని కేంద్రాన్ని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కోరారు. ఇప్పుడు అదే వరుసలో పశ్చిమ బెంగాల్ చేరింది. ఏకంగా నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేశారు. దీంతో బెంగాల్‌లో సొంతంగా మెడికల్ ప్రవేశ పరీక్ష నిర్వహించే అవకాశం ఉంది. 2021లో తమిళనాడులో ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ప్రభుత్వం కూడా నీట్ నుంచి మినహాయింపు కోరుతూ అసెంబ్లీలో చట్టాన్ని ఆమోదించింది. పళనిస్వామి నేతృత్వంలోని అన్నాడీఎంకే ప్రభుత్వం కూడా ఇదే విధమైన ప్రయత్నం చేసింది. అయితే 2017లో బిల్లు రాష్ట్రపతి ఆమోదం పొందడంలో విఫలమైంది.

# ఈ బడ్జెట్ కొంచెం మోదం.. కొంచెం ఖేదం




కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్‌ను పార్లమెంట్లో ప్రవేశపెట్టింది. అయితే, ఈ బడ్జెట్‌పై సబ్బండ వర్గాల ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కార్మిక, కర్షక అనుకూల విధానాలు ఉంటాయని, సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, అభివృద్ధి ఉరకలేస్తుందని ప్రజలంతా భావించారు. అయితే, వేతన జీవులకు మాత్రం నిరాశే మిగిలింది. కేంద్రం నవ ప్రాధాన్యాలు నిర్ణయించుకుని వాటిని సాధించడం ద్వారా వికసిత్ భారత్ సాధిస్తామని ఈ బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. అందుకు అనుగుణంగా సుస్థిర అభివృద్ధి సాధించి వికసిత్ భారత్‌గా మారడానికి ఈ బడ్జెట్ రోడ్ మ్యాప్ వేసిందని చెప్పవచ్చు. రక్షణ రంగానికి అధిక నిధులు కేటాయించింది. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించడానికి ఈ నిర్ణయం దోహదపడుతుంది. చిన్న మధ్యతరగతి పరిశ్రమలను ప్రోత్సహించే లాగా బడ్జెట్ ఉంది. మధ్యతరగతి ప్రజలకు ఈ నిర్ణయం చాలా ఉపయోగకరం.

### తెలంగాణకు నిర్లక్ష్యమే!

దేశవ్యాప్తంగా సమగ్ర అభివృద్ధికి నిధులు కేటాయించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. కానీ రాజకీయ అవ సరాలను దృష్టిలో పెట్టుకొని మోడీ 3.0 ప్రభుత్వానికి కావలసిన పూర్తిస్థాయి మద్దతిచ్చినందుకు ఆంధ్రప్రదేశ్, బిహార్ రాష్ట్రాలకు ప్రత్యేక కేటాయింపులు చేశారు. ఈ సారి పక్షపాతంతో నిధులు కేటాయించినట్టుగా ఈ బడ్జెట్‌ను చూస్తే మనకు అర్థమవుతుంది. గతంలో లాగే ఈసారి కూడా తెలంగాణ రాష్ట్రానికి ఈ బడ్జెట్లో నిర్లక్ష్యం ఎదురైంది.

### వ్యవసాయానికి పెద్దపీట...

దశాబ్ద కాలం తర్వాత కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యమిస్తున్నట్టుగా ఈరోజు ప్రకటించింది. నూతన వంగడాల ప్రోత్సాహం, వ్యవసాయ రంగంలో పరిశోధనారంగాన్ని ప్రోత్సహించడానికి బడ్జెట్ కేటాయింపులు చేయడం కనీస మద్దతు ధరకు ప్రాధాన్యత నివ్వడం హర్షణీయం. మద్దతు ధర విషయంలో ఆర్గానిక్ ఫార్మింగ్ చేసే వారికి ఇచ్చే మద్దతు ధర సామాన్య మద్దతు ధర ఒకే రకంగా ఉండడం కొంత ఆందోళన కలిగిస్తుంది. ప్రభుత్వ ప్రాధాన్య అంశాలలో అంతర్గతంగా పరిశీలిస్తే వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేసే దిశగా ప్రతిపాదనలు ఉన్నట్టుగా కనిపిస్తుంది. దేశంలో ఇప్పటికీ దాదాపు 60 శాతం ప్రజలు వ్యవసాయ వ్యవసాయ రంగం అనుబంధ విభాగాలపై ఆధారపడుతున్నారు. ఈ రంగానికి ప్రాధాన్యతను ఇవ్వడం వల్ల దేశవ్యాప్తంగా వ్యవసాయ అనుబంధ రంగాల్లో స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగ వుతాయి. అలాగే ఈ బడ్జెట్‌లో గ్రామీణ అభివృద్ధి, రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టారు.

### వేతన జీవులకు తీవ్ర నిరాశ

ఉద్యోగులు, పన్ను చెల్లింపుదారులు ఆదాయపన్ను పరిమితి పెంపు కోరుకున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగమనంలో ఉన్నందున వేతన జీవుల ఆర్థిక భారాన్ని తగ్గించేలా బడ్జెట్ ఉండాలని కోరుకున్నారు. ఆదాయ పరిమితులు పెంచాలని ఈ కొత్త పాత ఆదాయ పన్నుల్లో ఉన్న రాయితీలపై తికమక పెట్టకుండా రెండింటిని కలిపి ఆదాయపన్ను పరిమితిని కనీసం ఐదు లక్షలకు పెంచుతుందని ఆశించారు. ప్రస్తుతం ఉన్న పన్ను చెల్లింపుదారులను కొత్త ఆదాయపరిమితిలోకి తీసుకువచ్చే ఎత్తుగడలో భాగంగానే ప్రభుత్వం టాక్స్ రిలీఫ్‌ను ఇవ్వలేదని మనకు అర్థం అవుతుంది. ప్రభుత్వ ఈ నిర్ణయం వల్ల సామాన్య మధ్యతరగతి వేతన జీవులు తీవ్ర మీద నిరాశకు లోనయ్యారు.. స్టాండర్డ్ డిడక్షన్ రూ.50 వేల నుంచి రూ.75 వేలకు పెంచారు. కొత్త పన్ను విధానం ఎంచుకున్న వారికి ఈ బడ్జెట్ కొంత ఊరట కలిగింది.

### విద్యారంగానికి నిధులు ఇంతేనా

బడ్జెట్లో 30% విద్య, నైపుణ్య అభివృద్ధి కోసం నిధులు కేటా యిస్తున్నామని ప్రభుత్వం ప్రకటించింది. కోటి మంది యువతకి ఇంటర్న్‌షిప్ ద్వారా నైపుణ్య అభివృద్ధి చేస్తామని టార్గెట్ నిర్ణయించుకుంది. కానీ భారతదేశంలో స్కూల్ స్థాయిలో డ్రాప్ అవుట్ రేట్లు ఆందోళన కలిగిస్తున్నాయి. బిహార్ 20.5%, ఒరిస్సా 27.3%, తెలంగాణ 13.7%, ఆంధ్రప్రదేశ్ 16.3%, అస్సాం 20.3%, గుజరాత్ 17.9% ఉండగా.. తక్కువ డ్రాపౌట్స్ ఢిల్లీ 4.8%, తమిళనాడు 4.5%, కేరళ 5.5%, హిమాచల్ ప్రదేశ్ 1.5 %, ఉత్తరాఖండ్ 5% ఆందోళన కలిగిస్తున్నాయి. యువతలో నైపుణ్యం పెంపు కోసం ఈ బడ్జెట్‌లో నైనా ఐఐటీలో ఎన్ఐటీలు ఏర్పాటు చేస్తారని ఆశించారు కానీ నిరాశ మిగిలింది. ప్రభుత్వ విద్యా రంగంలో మౌలిక సౌకర్యాల కల్పన నాణ్య మైన విద్య అందించడం కోసం మరింతగా నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది. జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం జీడీపీలో విద్యారంగానికి ఆరు శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా ఈ బడ్జెట్లో కేవలం 3.25 శాతం మాత్రమే కేటాయించారు. ప్రభుత్వ విద్యారంగం నిర్లక్ష్యానికి గురైనట్లుగా మనకు అవగతం అవుతుంది.

### ప్రపంచ స్థాయి శిక్షణా సంస్థలు

ఆర్థిక సర్వే ఆధారంగా భారతదేశంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారిలో 30% నిరుద్యోగులు ఉన్నారు. నిరుద్యోగిత ప్రధాన సమస్యగా ఉంది. దీనికోసం ప్రభుత్వ ఉద్యోగాల కల్పన చేస్తూ ఉపాధి మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉందని ఆర్థిక సర్వే నివేదిక ఆధారంగా మనకు అర్థం అవుతుంది. యువతలో నైపుణ్యాలు పెంచడం కోసం ఈ బడ్జెట్లో ప్రధానంగా దృష్టి పెట్టారు. భారతీయ యువత ప్రపంచ స్థాయిలో పోటీ పడే విధంగా విద్య, ఉపాధి నైపుణ్య శిక్షణ సంస్థలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రక టించడం సంతోషదాయకం. నూతన పెన్షన్ స్కీంపై ఒక విధానపరమైన నిర్ణయం ఈ బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుందని ఉద్యోగ వర్గాలు ఆశిం చాయి. కానీ దానిపై ఏ నిర్ణయం లేకుండా దాటేసే ధోరణి ప్రదర్శించింది. విద్య, వైద్య రంగాలకు అధిక నిధులు కేటాయించి నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెడితే భారతదేశం ప్రపంచంలో ఉన్నత స్థానంలో నిలుస్తుంది. ఆ దిశగా చర్యలు చేపడతారని ఆశిద్దాం. నిరుద్యోగం, ద్రవ్యోల్బణంలను అధిగమించి సామాన్య ప్రజల సంక్షే మానికై పాటుపడితే తప్పకుండా మనదేశం వికసిత్ భారత్‌గా మారుతుంది. మొత్తం మీద కేంద్ర బడ్జెట్ కొంచెం మోదం కొంచెం ఖేదంలా రూపొందింది.

# మళ్లీ మాటల గారడీ!



కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉత్త మాటల గారడీగానే తేలిపోయింది! కీలకమైన రంగాలు వేటికీ ఘనమైన కేటాయింపులు జరపలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టటానికి ఏ చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా- అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడలేదు. ఉపాధి అనుసంధాన ప్రోత్సాహక పథకం యజమానులకు ఉపయోగపడుతుంది తప్ప ఉద్యోగార్థులకు పెద్దగా మేలు చేసేది కాదు. యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తారు సరే శిక్షణానంతరం ఉద్యోగాల మాటేమిటి? అన్న ప్రశ్నకు ఈ బడ్జెట్‌లో సమాధానం లేదు. ఏడాదికి సగటున 78.5 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్న మంత్రి మాట గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ వలె డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. ఎరువుల రాయితీని మరింత తగ్గించి, రైతులకు ద్రోహం చేసింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. గత బడ్జెట్‌తో పోలిస్తే- ఎరువుల సబ్సిడీలో రూ.24,894 కోట్లు, ఆహార సబ్సిడీలో రూ.7082 కోట్లు కోత పెట్టారు. ఈకాలంలో కేంద్ర ప్రభుత్వ ఆదాయంలో పెరుగుదల 14.5 శాతం మేర ఉండగా, వ్యయంలో పెరుగుదల 5.94 శాతం మాత్రమే! పెరిగిన ఆదాయాన్ని ఆర్థిక కార్యకలాపాల విస్తరణకు ఉపయోగిస్తే- యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. కానీ, ఈ బడ్జెట్లో ఆ మొత్తాన్ని జిడిపిలో ఆర్థికలోటు తగ్గించే అంకెల విన్యాసం వైపు మళ్లించారు. ఇది కార్పొరేట్లను, అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడిదారులను సంతృప్తపరిచే చర్యే తప్ప- దేశ ప్రజలకు దోహదపడేది కాదు. ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రాలకు జరిపే నిధుల కేటాయింపు బిజెపి హయాంలో అంతకంతకు కుదించుకుపోతోంది. 2022 బడ్జెట్‌తో పోలిస్తే ఈసారి ఏకంగా రూ.40 వేల కోట్లకు ఎగనామం పెట్టేశారు! ప్రతిపక్షాల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాలకు మరింత ద్రోహం చేయటానికి ఇది దారి తీయొచ్చు! ప్రభుత్వరంగంలోని రూ.50 వేల కోట్ల మేర వాటాల ఉపసంహరణకు ప్రతిపాదించటం మరీ దారుణం. ఆంధ్రప్రదేశ్‌కు ఈసారి కూడా కేటాయింపుల్లో తీరని ద్రోహం జరిగింది. గొప్ప సాయం అందిస్తున్నట్టు ప్రసంగంలో ప్రవచించినా, నిజంగా చూపిన ప్రేమ శూన్యం. విభజనచట్టంలోని ఏ ఒక్క హామీని నెరవేర్చటానికి నిర్దిష్టమైన ప్రస్తావన కానీ, కేటాయింపులు కానీ చేయలేదు. రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్ల నిధులను అంతర్జాతీయ ద్రవ్య సంస్థల ద్వారా రుణం తీసుకోవటానికి సాయపడతామని చెప్పారే కానీ, గ్రాంటుగా ఒక్క రూపాయి కూడా విదిలించలేదు. ఈ అప్పును ఎవరు చెల్లిస్తారో, వడ్డీని ఎవరు భరిస్తారో స్పష్టత లేదు. అప్పు ఇప్పించటమే ఒక ఘనమైన సహాయం అని కేంద్రం మభ్యపెట్టదలిస్తే అది రాష్ట్ర ప్రజలతో క్రూర పరిహాసమే! పోలవరం ప్రాజెక్టు గురించి గొప్ప ప్రస్తావనలు చేసినా, నిధుల కేటాయింపు మీద కానీ, నిర్వాసితులకు పునరావాసం మీద కానీ ఒక్క మాటా లేదు. విశాఖ రైల్వే జోనూ, కడప స్టీలు ఫ్యాక్టరీ ఊసే లేదు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటీకరించబోమని ఆ మధ్య కేంద్ర మంత్రి కుమారస్వామి విశాఖలో కుంటి తుడుపు ప్రకటన చేశారు కానీ, ఈ బడ్జెట్లో అలాంటి భరోసా ఏమీ ఇవ్వలేదు. వెనకబడిన జిల్లాలకు సహాయం జాబితాలో ప్రకాశంను కూడా కలపటం హర్షించదగ్గదే కానీ, కొద్దిపాటి విదిలింపు నిధులతో ఒరిగేదేమీ ఉండదు. ఈ బడ్జెట్ ద్వారా రాష్ట్రానికి మేలు జరిగిపోయినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేయడం తొందరపాటే అవుతుంది. విభజన హామీలను అమలు జరపటం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. రాజధాని నిర్మాణానికి, పోలవరం పూర్తికి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకూ తగినన్ని నిధులు పొందటం మన హక్కు. గట్టిగా అడిగి, పోరాడి సాధించాలి. లేదంటే ఇలాంటి ప్రసంగాల ప్రహసనాలతో, అంకెల గారడీలతో మళ్లీ మళ్లీ మోసపోతూనే ఉంటాం. రాష్ట్ర విభజన జరిగి, పదేళ్లు గడిచిపోయాక కూడా 'అన్ని హామీలూ అమలు చేస్తా'మన్న దగ్గరే బిజెపి ప్రభుత్వం ఆగిపోవటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు.

# బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

### కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల పట్ల నిర్లక్ష్యం : మంత్రి ఉత్తమ్ విమర్శ- కార్పొరేట్లకు లక్షల కోట్ల మాఫీ రైతులకు పైసా ఇవ్వడం లేదని వ్యాఖ్య




హైదరాబాద్-కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్రెడ్డి విమర్శించారు. విభజన చట్టం హామీలను తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్ రాజకీయ ప్రేరేపితంగా ఉందనీ, ప్రజల కోసం పెట్టింది కాదని వ్యాఖ్యానించారు. మంగళవారం అసెంబ్లీలోని తన చాంబర్లో మీడియాతో చిట్చాట్ చేశారు. టీడీపీ, జేడీయూని ప్రసన్నం చేసుకునేందుకు పెట్టిన బడ్జెట్లా ఉందని అన్నారు. బీహార్కు రూ.41 వేల కోట్లు, ఏపీకి రూ.15 వేల కోట్లు, పోలవరం పూర్తికి నిధులు కేటాయించి కాంగ్రెస్పాలిత రాష్ట్రాలను పట్టించుకోలేదన్నారు. 'ఏపీకి ప్రత్యేక నిధులు ఇవ్వడాన్ని వ్యతిరేకించడం లేదనీ, తెలంగాణ పట్ల చూపుతున్న వివక్షను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సీఎం నేతృత్వంలో తెలంగాణ మంత్రుల బృందం ఏడు నెలలుగా అన్ని మంత్రిత్వశాఖలకు నిధులు కేటాయించాలని కోరుతూ పలుమార్లు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకుండాపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో పోలవరం నిర్మాణానికి హామీ ఇచ్చిన కేంద్రం, తెలంగాణలో పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి ఎలాంటి హామీ ఇవ్వకపోవడం దారుణమని విమర్శించారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ తదితర అర్హమైన వాటికి నిధులు ఇవ్వలేదన్నారు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీలను నెరవేరుస్తామని ఆర్థిక మంత్రి చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నామని మంత్రి ఉత్తమ్ అభిప్రాయడ్డారు. దేశ భావి ప్రధాని రాహుల్గాంధీ అని వ్యాఖ్యానించారు. రాహుల్కు విజన్ ఉందన్నారు. కార్పొరేట్లకు 4.5 లక్షల కోట్లు మాఫీ చేసిన మోడీ సర్కారు, రైతులకు ఒక్క పైసా ఇవ్వడం లేదని చెప్పారు. రుణమాఫీ చేశామనీ, రైతుబంధు కూడా ఇస్తామని అన్నారు. రాష్ట్ర రైతులు, ఇతరులకు రుణమాఫీ చేసినందుకు కాంగ్రెస్ అధిష్టానం సంతోషంగా ఉందన్నారు. కొత్తగా రేషన్కార్డులు ఇస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఎవరైనా చూడొచ్చనీ, బీఆర్ఎస్ సర్కారులా తాము అడ్డుకోబోమని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లల్లో రూ.21 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేసిందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఆరు నెలల్లోనే రూ.31 వేల కోట్లు మాఫీ చేయడం గొప్ప విషయమన్నారు. సీఎం రేవంత్, ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క చేసిన కృషికి ఫలితం రుణమాఫీ అని ప్రశంసించారు.